జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 136 | హైదరాబాద్, మార్చి 08 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన హరీష్‌రావు..

## రైతు, దళిత సంక్షేమానికి ప్రాధాన్యత

హైదరాబాద్: వచ్చేఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పూర్తిస్థాయి సంక్షేమ బడ్జెట్‌తో ముందుకు వచ్చింది తెలంగాణ ప్రభుత్వం. 2022-23 రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీష్ రావు శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టారు. గత ఏడాదితో పోలిస్తే బడ్జెట్ ఏకంగా 26వేల కోట్లు పెరిగింది. ఊహించినట్లుగానే కేటాయింపుల్లో సంక్షేమానికి పెద్దపీట వేశారు. వ్యవసాయం, సాగునీటి శాఖలకు అగ్రతాంబూలం ఇచ్చారు. ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తున్న రైతుబంధు, దళిత బంధు స్కీమ్స్‌కు కేటాయింపులు పెంచారు. ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలుకు చెప్పుకోదగ్గ కేటాయింపు చేశారు. తమది బడా



కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే బడ్జెట్ కాదని. బడుగుల జీవితాలు మార్చే బడ్జెట్అని స్పష్టం చేశారు మంత్రి హరీష్‌రావు. ఇది ముమ్మాటికి కేసీఆర్ మార్క్ బడ్జెట్ అని చెప్పారు.. బడ్జెట్ ప్రసంగంలో కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు మంత్రి హరీష్‌రావు. పురిటి దశలోనే తెలంగాణపై కేంద్రం దాడి మొదలైందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయలకు కేంద్రం గండి కొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తీరు నవ్విపోదురుగాక అన్నట్లుగా ఉందని విమర్శించారు. ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా పట్టించుకోకుండాతెలంగాణకు ఇవ్వాల్సిన నిధులకు కేంద్రం తొక్కిపెడుతోందని ఆరోపించారు హరీష్‌రావు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 2 లక్షల 56 వేల 958 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టింది ప్రభుత్వం. % కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళితబంధు పథకానికి 17 వేల 700 వందల కోట్లు కేటాయించామనా హరీష్ రావు తెలిపారు.. వ్యవసాయం, ఇరిగేషన్‌శాఖలకు కూడా పెద్దపీట వేశామన్నారు.

# ఆ ముగ్గురినీ అందుకే సస్పెండ్ చేశాం..

### ఫుల్ క్లారిటీ ఇచ్చిన మంత్రి హరీష్ రావు..

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు తొలిరోజే వాడివేడిగా మొదలయ్యాయి. సభ ప్రారంభంలోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో బీజేపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలను సభ నుంచి సస్పెండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్యే సస్పెన్షన్‌పై మంత్రి హరీష్ రావు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీ లాబీల్లో మీడియాతో మాట్లాడిన ఆర్థిక, ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు చిట్ చాట్‌లో పాల్గొన్నారు. వెల్ లోకి వస్తే సస్పెండ్ చేస్తామని గత బిఎసి లోనే నిర్ణయించామని చెప్పారు. వెల్ లోకి వచ్చారు కనుకే బీజేపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెల్ లోకి రాలేదని, అందుకే వారిని సస్పెండ్ చేయలేదన్నారు.

## ఈ నెల 15 వరకు బడ్జెట్ సమావేశాలు..

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 15వ తేదీ వరకు నిర్వహించాలని బీఏసీ (శాసనసభా వ్యవహారాల సలహా సంఘం) నిర్ణయించింది. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏడు రోజుల పాటు శాసనసభ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ రోజు తెలంగాణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కావున రేపు సెలవు ఉంటుంది.. అలాగే ఈనెల 13న ఆదివారం కావున ఆరోజు కూడా సభ ఉండదు. 9వ తేదీన బడ్జెట్‌పై సాధారణ చర్చ చేపట్టనున్నారు.

(మిగతా 2లో..)

# హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి..

### మైక్రోసాఫ్ట్‌తో డీల్ కుదుర్చుకున్న తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్ : ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో తెలంగాణ ప్రభుత్వం భారీ డీల్ కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. నగరంలో సుమారు రూ. 15000 కోట్ల పెట్టుబడితో ఈ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. డేటా సెంటర్ ఈవెంట్‌లో ఈ ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టుపై మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ సోమవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. హైదరాబాద్‌కు డేటా సెంటర్‌ను ప్రకటించడం సంతోషంగా ఉందని మంత్రి ట్వీట్ చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌కు మైక్రోసాఫ్ట్ రూ. 15వేల కోట్లు ఇన్వెస్ట్ చేయడం హర్షనీయమన్నారు. అయితే జనాభా పెరుగుతున్న కారణంగా టెక్నాలజీ పరంగా మరింతగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో తన నాలుగో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అయితే ఈ డేటా సెంటర్ గురించి గత ఏడాదిలోనే మైక్రోసాఫ్ట్ తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. దేశంలో డేటా అవసరాలు రోజురోజుకూ పెరిగిపోతుండగా, సెంటర్లను నెలకొల్పడానికి పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఈ సంస్థలను ఆకర్షించడంలో హైదరాబాద్ నగరం ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యం 30 మెగావాట్ల వరకూ ఉండగా, ఇది 2023 నాటికి 96 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా.

(మిగతా 3లో..)




# యూపీ బీజేపీదే: అత్యధిక ఎగ్జిట్ పోల్స్ వెల్లడి

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. మోదీ - యోగీ డబుల్ ఇంజిన్ సర్కారుకు మళ్లీ ప్రజామోదం లభించిందని తెలిపాయి. రిపబ్లిక్ టీవీ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం యూపీలో బీజేపీకి 262 నుంచి 277 స్థానాలు దక్కుతాయి. న్యూస్ 18 ప్రకారం బీజేపీకి 263 స్థానాలు దక్కుతాయి. పీపుల్స్ పల్స్ 220 నుంచి 240 స్థానాలు బీజేపీకి దక్కుతాయని వెల్లడించింది.

# రెండు ఆర్టీసీ బస్సులు ఢీ..

### 25 మందికి తీవ్ర గాయాలు.. నలుగురి పరిస్థితి..



నిర్మల్: తెలంగాణలోని నిర్మల్ జిల్లా భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారిపై రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. భైంసా నుంచి నిర్మల్ వెళ్తున్న బస్సును అదే మార్గంలో గొల్లమడ వైపు వెళ్తున్న మరో ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వచ్చి వేగంతో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పది మందికి తీవ్ర గాయాలు కాగా.. మరో 15 మంది వరకు స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు క్షతగాత్రులను వెంటనే భైంసా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అంబకంటికి చెందిన గోదావరి, చిన్నత్తకు కాళ్లు విరగడంతో వారిని మెరుగైన వైద్యం కోసం నిర్మల్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు మహిళా ఉద్యోగులకు సెలవు

హైదరాబాద్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగిని లకు రేపు సెలవు ప్రకటిస్తూ సీఎస్ సోమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు.

## షేన్‌వార్న్‌ది సహజ మరణమే..

### నిర్ధారించిన అటాప్సీ రిపోర్ట్



థాయ్‌లాండ్: ప్రపంచ దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్‌ది సహజ మరణమేనని పోస్టుమార్టంలో వెల్లడైంది. అటాప్సీ వివరాలను పోలీసులు షేన్‌వార్న్ కుటుంబ సభ్యులతో పంచుకున్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు. ఆ వివరాలతో వారు కూడా అంగీకరించినట్టు చెప్పారు. వార్న్ మరణం తర్వాత పలు కోణాల్లో జరిగిన దర్యాప్తులో ఎలాంటి అనుమానాలు వ్యక్తం కాలేదని, అటాప్సీలోనూ అతడిది సహజ మరణమేనని వెల్లడైందని వివరించారు. వార్న్ భౌతిక కాయాన్ని ఆస్ట్రేలియాకు పంపించేందుకు అన్ని

(మిగతా 3లో..)

# సింగరేణిలో గని పైకప్పు కూలి నలుగురు దుర్మరణం..



సింగరేణి: పెద్దపల్లి జిల్లాలోని రామగుండం 3 ఏరియా పరిధిలోని ఆండ్రియాల లాంగ్వాల్ సింగరేణి ప్రాజెక్టులో ఘోర ప్రమాదం సంభవించింది. కార్మికులు పనిచేస్తుండగా.. హఠాత్తుగా పైకప్పు కూలింది. ఈ ఘటనలో మేనేజర్ సహా ముగ్గురు కార్మకులు దుర్మరణం చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం నుండి ఒక కార్మికుడు సురక్షితంగా బయటపడ్డాడు. సింగరేణి ఆండ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో సోమవారం మధ్యాహ్నం బొగ్గు గని కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులను మేనేజర్ నరేశ్‌తో పాటు మరో ముగ్గురిని కార్మికులుగా గుర్తించారు.

# 13 రాజ్యసభ స్థానాలకు మార్చి 31న ఎన్నికలు: ఈసీ

న్యూఢిల్లీ: దేశంలోని 6 రాష్ట్రాలకు చెందిన 13 రాజ్యసభ స్థానాలకు ఈనెల 31వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల కమిషన్ సోమవారంనాడు ప్రకటించింది. అసోం, హిమాచల్ ప్రదేశ్, కేరళ, నాగాలాండ్, త్రిపుర నుంచి రాజ్యసభ సభ్యులు ఏప్రిల్ 2న రిటైర్ కానుండగా, పంజాబ్ నుంచి ఐదుగురు సభ్యులు ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు. రిటైర్ కానున్న వారిలో కాంగ్రెస్ సీనియర్



నేతలు ఏకే ఆంటోని, ఆనంద్ శర్మ ఉన్నారు. పంజాబ్ నుంచి ఖాళీ కానున్న ఐదు సీట్లలో మూడు సీట్లు ఒక ఎన్నికల్లో, మరో రెండు స్థానాలు మరో ఎన్నికలో పూర్తి చేస్తాం'' అని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ద్వైవార్షిక ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 14న జారీ చేస్తామని, 31న ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. యథాప్రకారం ఓటింగ్ జరిగిన రోజే సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్ మొదలవుతుందని ఈసీ తెలిపింది. పదవీకాలం ముగుస్తున్న రాజ్యసభ సభ్యులలో ఏకే ఆంటోనీ (కేరళ), ఆనంద్ శర్మ (హిమాచల్ ప్రదేశ్),

(మిగతా 2లో..)



## మహిళా దినోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :తెరాస రాష్ట్ర పార్టీ ,మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు మూడు రోజుల మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం అమీర్ పేట్ డివిజన్ లోని వివేకానంద కమ్యూనిటీ హాల్ లో డివిజన్ కు చెందిన పలు గర్భిణీ స్త్రీలకు మాజీ కార్పొరేటర్ శేషు కుమారి మరియు మహిళ నేతలు రోజా రెడ్డి,లక్ష్మి తదితర నాయకులు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి,కే సీ ఆర్ కిట్ పొందిన లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి వారిని కలిసి వారితో సెల్ఫీ దిగారు. మహిళ నేతలు విజయ దుర్గ,శ్రీ లక్ష్మి,లత ముదిరాజ్,అనిత,జ్యోతి,ఉమాదేవి తదితరులు కార్యక్రమం నిర్వహించగా తెరాస డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు, అశోక్ యాదవ్ గారు,కూతురు నరసింహ,కట్ట బలరాం,జితేందర్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.50,000/-లు నగదు స్పాన్సర్ షిప్ ఇచ్చిన మంథని ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" కార్యక్రమానికి మంథని ఎం ఎల్ ఏ మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఆయన కుటుంబ సభ్యులు 50 వేల రూపాయల స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. తన తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాదరావు జ్ఞాపకార్థం ఇస్తున్నట్లు ప్రకటించారు. శ్రీపాదరావు జయంతి ఉత్సవాలలో శ్రీధర్ బాబు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ను "శ్రీపాదరావు స్మృతి" అవార్డుతో సత్కరించారు. ఆరోజే ఆయన లెజెండ్ బహుజన్ కార్యక్రమం గురించి డాక్టర్ శివ భాగ్య రావును అడిగి తెలుసుకున్నారు బహుజనులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## లింగ సమానత్వం - రేపటి సుస్థిరత

**భారతీ హొళికేరి జిల్లా కలెక్టర్**



మంచిర్యాల టౌన్,మార్చి06,ప్రజాపాలన: లింగ సమానత్వం రేపటి సుస్థిరత గా ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆడ,మగ అనే వ్యత్యాసం లేకుండా అందరూ సమానమే అని తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ ప్రకృతిలో సహజంగా స్త్రీ లను దేవత మూర్తులుగా కొలుస్తారు కానీ పురుష లతో సమానంగా గౌరవించరు అని ఈ సృష్టి ధర్మం కొనసాగాలంటే స్త్రీల అవశ్యకత ఎంతో ఉందని అన్నారు,ముఖ్యంగా లింగ నిష్పత్తిలో తేడా లేకుండా జాగ్రతతపడాలి, ఆడ పిల్లలను తల్లిదండ్రులు మగ పిల్లలతో పాటు సమానంగా పెంచాలని సూచించారు, ఆడ పిల్లలకు మంచి చదువును అందించడం వల్ల వరకట్న వ్యవస్థ రూపుమాపేందుకు అవకాశం ఉందన్నారు, మహిళగా పుట్టడమే చాలా గొప్ప విషయం అని కేవలం ప్రత్యేకించి ఒక్క రోజు మాత్రమే మహిళ దినోత్సవం జరుపుకోవడం కాదని ప్రతి రోజుకూడా మహిళ దినోత్సవం జరుపుకోవాలని అన్నారు.

## అదుపుతప్పి చెట్టుకు డీ కొట్టిన కారు



జన్నారం రూరల్, మార్చి 07, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా కడెం మండలం దోస్తు నగర్ వద్ద ప్రధాన రహదారిపై అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి ఒకరికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలించారు. సోమవారం మధ్యాహ్నం స్థానికులు వివరాల ప్రకారం మంచిర్యాల నుండి నిర్మల్ వైపు వేల్లుచుండగా రోడ్డు ప్రమాదం జరిగిందని అ వ్యక్తి మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనివాస్ గా గుర్తించారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదం గురైన వ్యక్తి గడ్డం శ్రీనివాస్ నిర్మల్ నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తునన్నారు.

# మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన హరీష్‌రావు..

(మొదటి పేజీ తరువాయి)

2021-22 నాటికి జీఎస్డీపీ రూ.11,54,860 కోట్లుగా ఉందని ఆర్థిక మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. 2015-16 నుంచి రాష్ట్ర జీఎస్డీపీ జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉందన్నారు. 2015-16 నుంచి 2020-21 మధ్య సగటున 11.7 శాతం ఆర్థిక వృద్ధి సాధించిందన్నారు. ఈ ఆర్థిక వృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల్లోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ దేశంలో అగ్రగామిగా రూపుదాల్చిందని మంత్రి తెలిపారు. పారదర్శక విధానాలతో రాబడిని పెంచుకున్నామన్నారు. సమైక్యరాష్ట్రంలో తెలంగాణ అగచాట్లు పడిందని గుర్తుచేశారు. పోరాటం దశ నుంచి ఆవిర్భావం వరకూ తెలంగాణ కొత్తరూపం సంతరించుకుందని తెలిపారు. సవాళ్లు, క్లిష్టమమైన సమస్యలను అధిగమించామని చెప్పారు. పరిపాలనలో టీఆర్ఎస్ రాజీలేని వైఖరిని అవలంభించిందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. 2022-23 రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీష్‌రావు శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేంద్రంపై ప్రభుత్వం విరుచుకుపడింది. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందన్నారు. రాష్ట్రంపై కేంద్రం దాడి చేస్తోందని విమర్శించారు. ఖమ్మంలోని 7 మండలాలను ఏపీలో కలిపిందని మండిపడ్డారు. అక్రమ బదలాయింపుతో తెలంగాణ సీలేరు విద్యుత్ ప్రాజెక్టను కోల్పోయిందన్నారు. హైకోర్టు విభజన చేయకుండా ఐదేళ్లు జాప్యం చేసిందని అన్నారు. విభజన హామీలు అమలు చేయడం లేదని మంత్రి తెలిపారు. బిడ్డను బతికించారు అంటూ కేంద్ర పెద్దలు తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారని వ్యాఖ్యానించారు. ఐటీఐఆర్‌పై అన్యాయం చేసిందని, వెనకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వకుండా జాప్యం చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలు రైతుల పాలిట గొడ్డలి పెట్టని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. రైతుల నుంచి కరెంటు ఛార్జీలు వసూలు చేయాలని షరతు పెట్టింది. అది తెలంగాణ ప్రభుత్వ విధానం కానేకాదని కేసీఆర్ తేల్చి చెప్పారు. ఎందుకంటే తెలంగాణ రైతు బిడ్డ పాలిస్తున్న ప్రభుత్వం. అంతా శుష్కప్రియాలు.. శూన్య హస్తాలే అన్నారు. పన్నుల రూపంలో 41 శాతం తిరిగి రాష్ట్రాలకు ఇవ్వాలి. కానీ దొడ్డి దారిన పన్నులు వసూలు చేస్తోంది. కేంద్రం ఈ నిర్వాకాన్ని 15వ ఆర్థిక సంఘం కూడా తప్పుబట్టిందని మంత్రి హరీష్ రావు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు 24 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా కేంద్రం 24 పైసలు కూడా ఇవ్వలేదు. విభజన చట్టంలో పేర్కొన్న ఏ హామీలూ నెరవేర్చలేదని మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు.

**ఆ ముగ్గురినీఅందుకే సస్పెండ్ చేశాం..**

కాగా, బీజేపీ నేతలను సస్పెండ్ చేయడంపై వస్తున్న విమర్శలకు మంత్రి హరీష్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాజ్య సభలో జరిగిన సంఘటనను ఉటంకించిన ఆయన.. తమ స్థానంలో నిలబడి అడిగితేనే 12 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలో ఒక న్యాయం.. రాష్ట్రంలో ఇంకో న్యాయమా? అని అన్నారు. సస్పెండ్ చేయించుకోవాలనే ఉద్దేశ్యంతోనే బీజేపీ ఎమ్మెల్యేలు వెల్ లోకి వెళ్ళారని విమర్శించారు మంత్రి హరీష్ రావు. గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ స్పీచ్ సమయంలో వెల్ లోకి వస్తే కఠిన చర్యలు తీసుకోవాలని గతంలోనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. నిధుల కోసం కేంద్రంతో ఫైట్ చేయాలి.. రిక్వెస్ట్ కూడా చేయాలి అని పేర్కొన్నారు. తమకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వస్తాయనే ఆశాభావంతోనే బడ్జెట్‌లో వాటిని చూపామన్నారు. ఫైనాన్స్ కమీషన్ల సిఫారసులను కూడా పక్కకు నెట్టిన ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఈ సారి 30కి పైనే కొత్త స్కీమ్‌లు పెట్టామన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన రూ.3 లక్షల స్కీమ్‌కి డబుల్ బెడ్ రూమ్ స్కీమ్‌కి ఏమాత్రం సంబంధం లేదన్నారు. ప్రతి నియోజకవర్గానికి 15 వందల మందికి దళిత బంధు కింద సాయం చేయడం జరుగుతుందని, ఈ ఏడాదికి 45 వేల మందికి ఇస్తామని వివరించారు మంత్రి హరీష్ రావు. వచ్చే బడ్జెట్ పూర్తయ్యే నాటికి 2 లక్షల మందికి దళిత బందు సాయం అందుతుందని చెప్పారు ఆర్థిక మంత్రి.

**ఈ నెల 15 వరకు బడ్జెట్ సమావేశాలు..**

10, 11, 12, 14 తేదీల్లో పద్దులపై చర్చించనున్నారు. 15వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించనున్నారు. 8, 13వ తేదీల్లో సభకు సెలవు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ రోజుతో కలుపుకొని మొత్తం వారం రోజులు పనిదినాలుగా ఉంటాయి. ఈ సెషన్స్‌లో 3 బిల్లులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. బీఏసీ సమావేశానికి మంత్రులు ప్రశాంత్ రెడ్డి, హరీష్ రావు, చీఫ్ విప్ వినయ భాస్కర్, కాంగ్రెస్ నుంచి భట్టి విక్రమార్క, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ హాజరయ్యారు.

## చిన్న బీరవల్లి అంగన్వాడీ లో అన్నప్రాసన కార్యక్రమం



బోనకల్, మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడి 2 సెంటర్ నందు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చారి,ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి, ఏ.యన్.యం వెంక ట్రావమ్మా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, శ్రీమంతం లాంటి కార్యక్రమాలు జరపటం చాలా సంతోషకరం అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మర్శకట్ల మరియమ్మ, నాగలక్ష్మి,ఆశా కార్యకర్తలు ప్రమీల, పిల్లి రత్నకుమారి, ఆయా పద్మ, అంగన్వాడీ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలది అన్ని రంగాల్లో అగ్రస్థానం

మంచిర్యాల బ్యూరో, మార్చి07, ప్రజాపాలన:మహిళలను అన్ని రంగాల్లో ముందుంటు ఆదర్శంగా నిలుస్తున్నారని అంతర్జాతీయ వాసవీక్లబ్ అధ్యక్షులు పాత సుదర్శన్ అన్నారు. ఆదివారం మంచిర్యాల వాసవీక్లబ్ జిల్లా స్థాయిలో జిల్లా గవర్నర్ బాల కావ్య సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన వాసవీ మహిళా మహోత్సవ్ ఉత్సవాలను మంచిర్యాల నాసనీళ్లు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక వైద్య భవన్లో దాదాపు ఆరు వందల మంది మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం వుడ్ ఫెస్టివలను ఏర్పాటు చేయగా 80 మంది మహిళలకు వివిధ జిల్లాల నుండి వివిధ రకాల సాంప్రదాయ వంటలను ఈ ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారు. అనంతరం మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు చెందిన వివిధ రంగాలలో సేవలు అందించిన 40 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసవీ మహిళా మహోత్సవ ఉత్సవాలను ముఖ్యఅతిథులుగా హాజరైన వానసీకు అంతర్జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతు, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో విశేష సేవలను అందిస్తున్న మహిళలను గుర్తించి సత్కరించడం వల్ల మిగితా మహిళలను వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సేవా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న వాసవీక్లబ్ అంతర్జాతీయ స్థాయిలో వనితలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వనితాక్లబ్ ను ఏర్పాటు చేసి మహిళలను సైతం ఎవరికి తీసిపోకుండా సేవలను విస్తృతంగా చేపడుతున్నారని ఉన్నారు. అనంతరం మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల జర్పి ఛైర్పర్సన్లు నల్లాల భాగ్యలక్ష్మి, కోవ లక్ష్మిలు మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలోనూ ముందుకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ మహిళా కమీషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళలకు రక్షణగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మంచిర్యాల జడ్పీఛైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఆసిఫాబాద్ జడ్పీ ఛైర్మన్ కోవ లక్ష్మి, తెలంగాణ మహిళా కమిషనర్ సభ్యురాలు ఈశ్వరీబాయి, బెల్లంపల్లి శ్యామలాదేవి, స్త్రీ శిశు సంక్షేమ




అర్గనైజర్ అత్తి సరోజ, కౌన్సిలర్ కొండా పద్మతో పాటు పలువురు వివిధ రంగాలకు చెందిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వాసవీక్లబ్ అంతర్జాతీయ అధికారులు రేణికుంట్ల శ్రీనివాస్, కటకం హరీష్ , ఆవునూరి శివలీల, ముక్తా శ్రీనివాస్, పవిత్రం శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, బోనగిరి వేణుగోపాల్, పుల్లూరి బాలమోహన్, కొండా చంద్రశేఖర్, దొంతుల ముఖేష్, అప్పాల శ్రీధర్, అక్కెనపల్లి రవీందర్, సిద్దంశెట్టి మధు శ్రీ, నలుమాసు లావణ్య, చిలువేరు జ్యోతి శ్రీనివాస్, వుత్తూరి రమేష్, కాచం సతీష్, నాగిశెట్టి జ్యోతి, శ్రీనివాస్, వాసవీక్లబ్ అధ్యక్షులు కేశెట్టి వంశీకృష్ణ నలుమాసు ప్రవీణ్, మల్యాల శ్రీనివాస్, గౌరిశెట్టి ధనలక్ష్మి, కటకం సనీత, గంప వానని, గడ్డం రమాదేవి రమేష్, బజ్జూరి శ్రీవాణి శ్రీనివాస్, మల్యాల యోగేశ్వర్, అరణ్, సాయితోపాటు జిల్లాలోని అన్ని వాసవీల్స్ సభ్యులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



మంచిర్యాల బ్యూరో, మార్చి 07, ప్రజాపాలన: ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భీమిని మండలం బిట్టూర్పల్లి గ్రామానికి చెందిన పూలబోయిన జనార్ధన్ తనకు బిట్టూర్పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 86లో 5 ఎకరాల భూమి ఉందని, క్రొత్తగా మంజూరు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలలో సర్వే నం.86కు బదులు 60/8గా నమోదు అయిందని, సరి చేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. చెన్నూర్ పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన జేక దుర్గయ్య తనకు 20 సం?ల క్రితం ప్రభుత్వం 18 గుంటల స్థలాన్ని కేటాయించిందని, ఇప్పుడు కొంత మంది ఆక్రమించుకుం దామని ప్రయత్నిస్తున్నారని, దీనిపై తగు న్యాయం చేయగలరని కోరుతూ అర్జీ చేసుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని తిలక్ నగర్కు చెందిన యాటకారి బాపు తన తాత భీమాజీ పేరిట సర్వే నం, 188లో ఉన్న భూమి ఉందని, రికార్డులలో తన భీమాజీ పేరు మాది భీమా అని తప్పుగా నమోదు చేశారని, ఇట్టి పేరును సరి చేసి భూమిని తన పేరుపై మార్చి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామ రైతులు వారి అర్జీలో గ్రామంలోని భూములలో సింగరేణి సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా దౌర్జన్యంగా మా భూములలో సర్వే చేస్తున్నారని, ఇప్పటికే ఓపెన్కాస్టుల కారణంగా ఆరోగ్యపరంగా, బ్లాస్టింగ్ వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి సంస్థకు మా భూములను ఇవ్వడానికి మేము అంగీకరించడం లేదని, కాని దేశ భవిష్యత్తుకు సంబంధించిన విషయం అయినందున తప్పనిసరిగా భూములు తీసుకోవలసి వస్తే నిబంధనల ప్రకారం రైతులు, ప్రజాభిప్రాయ సేకరణ జరిపి మరొక చోట వ్యవసాయానికి అనువుగా ఉన్న భూమిని కాని, ఎకరానికి 45 లక్షల రూపాయలతో పాటు సింగరేణి సంస్థలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలని కోరారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన రాంటెంకి లక్ష్మి తనకు అందుగులపేట గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి సంబంధిత రైతు బంధు రావడం లేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

## 13 రాజ్యసభ స్థానాలకు మార్చి 31న ఎన్నికలు: ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతాప్ సింగ్ బజ్వా, నరేష్ గుజ్రాల్ (పంజాబ్) వంటి ప్రముఖులు ఉన్నారు. రక్షణ శాఖ మాజీ మంత్రి ఏకే ఆంటోనీ, రాజ్యసభలో కాంగ్రెస్ డిప్యూటీ మంత్రి ఆనంద్ శర్మ, బజ్వాలు కాంగ్రెస్‌కు చెందిన వారు కాగా, గుజ్రాల్.. శిరోమణి అకాలీదళ్‌కు చెందిన వారు. పంజాబ్ నుంచి 5 సీట్లు ఖాళీ అవుతుండగా, కేరళలో 3, అసోంలో 2, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, త్రిపురల నుంచి ఒక్కో సీటు ఖాళీ కానుంది.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం!: రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :2018 అసెంబ్లీఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాక్షిక మేనిఫెస్టోలో పెట్టారని, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఆర్థిక మంత్రి హామీ ఇచ్చిన విధంగా వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రూ. 2000/- వేల కోట్లతో చట్టబద్ధత కల్పిస్తూ రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి అన్నారు.. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో రెడ్డి కార్పొరేషన్ ప్రకటిస్తామని చెప్పిన మాటను తప్పిందని, బడ్జెట్ సమావేశాల లోపు కనుక రెడ్డి కార్పొరేషన్ ప్రకటించకపోతే అసెంబ్లీ ముందు ఆందోళన చేపడుతామన్నారు.

(1) వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తింపజేయాలి.

(2) 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెల నెలా 5000/- వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.

(3) ప్రతి నియోజకవర్గంలో ఒక జనరల్ గురుకులం ఏర్పాటు చేయాలి.

(4) ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతున్నాం. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతి రెడ్డి, నాయకులు బి, రాఘవ రెడ్డి, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి, సామ బాల్ రెడ్డి, సుమన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరు

◆ నెరవేరిన దశాబ్దాల కల మెడికల్ కళాశాల మంజూరు

◆ కృషి ఉంటే మనుషులు రుషులవుతారని నిరూపించిన వికారాబాద్ ఎమ్మెల్యే





వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : కార్యోన్ముఖుడు ఒక్క అడుగు వెనకకు వేసినంత ఓడిపోయినట్లు కాదు పది అడుగులు ముందుకు ఎలా వేయాలో ఆలోచించే వ్యక్తే వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ప్రజాహితం కోసం ఆకలిగొన్న పులిలా విజృంభించే మనస్తత్వమే అందరినోటా సమర్థుడైన ఎమ్మెల్యే అని కొనియాడుతూ నీరాజనం పలుకుతున్నారు జనం. వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఏమేమి అత్యంతావశ్యకమో పక్కా ప్రణాళికబద్ధంగా ముందుకు కదులుతున్నారు. మీతో నేను, మా ఇంటికి రండి, పల్లె నిద్ర వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రజా క్షేత్రంలో తిరుగుతున్నారు. దీర్ఘకాల అపరిష్కృత సమస్యల పుట్టను ఒక్కటొక్కటిగా తనదైన శైలిలో కదిలిస్తూ సమస్యను పరిష్కరించే వరకు ఏ రాజకీయ ప్రతినిధి కానీ అధినాయకత్వాన్ని వదలడం లేదని అత్యంత సమీప నాయకుల ఉవాచ. అపరచాణక్యుని ఆలోచనలతో పట్టువదలని విక్రమార్కునిలా సమస్యలను పరిష్కరించే లక్ష్యం ఉన్నతమైనది.

ఎవరేమనుకున్నా, ఎవరు వ్యతిరేకించినా తన మనసులోనే దాచుకుంటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ సమావేశాల్లో తన వాణిని ఘంటాపథంగా వినిపిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నలుగురికి ఉపయోగపడే పనిని సాధించేందుకు ఎన్ని ఛీత్కారాలు ఎదురైన లెక్కచేయకుండా పరిష్కరించడమే ఉత్తమ మార్గమని ఎమ్మెల్యే భావిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ బడ్జెట్ సమావేశాల్లో వికారాబాద్ జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరుకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల మంజూరుకు వికారాబాద్ ఎమ్మెల్యే అహర్నిశల కృషి ఫలించింది. సాధించాలనే తపన, దృఢ సంకల్పం, చిత్తశుద్ధి, సాధించే వరకు వెనుకడుగు వేయకూడదనే పట్టుదల గల వ్యక్తి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అని పలువురి గుసగుసలు వినిపిస్తున్నాయి. లక్ష్యం మంచిదైనప్పుడు ఎన్ని అవాంతరాలు ఎదురైన ఎదురీది గమ్యాన్ని చేరడమేనని ఎమ్మెల్యే రుజువు చేస్తున్నారని ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు. పదవి ముఖ్యం కాదు పదవిలో ఉన్నన్నాళ్ళు ప్రజలు ఏమి చేశారన్నదే ముఖ్యమని కృషి చేస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే అభినందనీయుడని ప్రశంసల జడివాన కురిపిస్తున్నారు. మెడికల్ కళాశాలను జిల్లా కేంద్రానికి మంజూరు చేసిన సందర్భంగా సిఎం కెసిఆర్ కు మొక్కను, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, పైలట్ రోహిత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డి.

## భద్రతా చర్యలలో తాము సైతం కాబోతున్న జాగిలాలు

### జిల్లా ఎస్పి నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్





వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాకు 8 నెలలు ట్రైనింగ్ పూర్తి చేసి రెండు శునకాలు రావడం జరిగిందని వికారాబాద్ జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్ అన్నారు. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన రాడో అనే శునక నార్కోటిక్స్ ను పసిగట్టేందుకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దీనికి హండ్లర్ ఎం. మ్మహేందర్ ఏఆర్ పిసి-7547, గోల్డెన్ రిట్రీవర్ జాతికి చెందిన లక్కీ అనే శునక పేలుడు పదార్థాల పైనా ట్రైనింగ్ చేసి రావడం జరిగింది. దీనికి హండ్లర్ దిలీప్ కుమార్ ఎఆర్ పిసి- 11759. 8 నెలలు ట్రైనింగ్ పూర్తి చేసి మన జిల్లాకు రావడం చాలా సంతోషకరంగా ఉంది. ఈ శునకాల వలన ఎన్నో నార్కోటిక్స్, గంజాయి, మొదలగు వాటిని పసిగట్టి నేరాలను అదుపుచేయవచ్చు అలాగే పేలుడు పదార్థాలను ముందుగానే పసిగట్టేందుకు ఈ శునకాలు చాలా ఉపయోగపడుతుందని మరియు జిల్లా పోలీస్ యంత్రాంగానికి సేవలు అందించడానికి రావడం జరిగిందని జిల్లా ఎస్పి గారు తెలియజేయడం జరిగింది.

## హద్దులు మీరి తప్పులు చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం



బోనకల్, మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టే సందర్భంగా గవర్నర్ తమిళిసైని ఆహ్వానించకపోవడంపై, అంబెడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని అవమానించిన తీరుపై బీజేపీ నిరసన తెలిపింది. అసెంబ్లీ ప్రారంభమైన మొదటి రోజే బీజేపీ ఎమ్మెల్యేలను సెషన్ మొత్తం సస్పెన్షన్ల చేయడం కెసిఆర్ నిజాంతత్వానికి, నిరంకుశతత్వానికి నిలువెత్తు సాక్ష్యమని, ఈటెల రాజేందర్, రఘునందన్ రాజాసింగ్ లను ఎదుర్కొనలేకే కెసిఆర్ ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడ్డారని, ఉమ్మడి రాష్ట్రం ఉద్యమ సమయంలో కూడా సభ్యులకు సరైన మర్యాద గౌరవం ఉండేదని స్వరాష్ట్రం అన్ని అవమానాలే మిగిలాయని బీజేపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి టిఆర్ఎస్ తమ గొయ్యి తామే తొవ్వుకున్నారని బీజేపీ యువనేత ఎన్నారై బీపీ నాయక్ తీవ్రంగా ఖండించారు. 2023లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఖచ్చితంగా వస్తుందని కెసిఆర్ లెక్కలన్ని సరిచేస్తామని అన్నారు.

## పార్స్, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం కార్పెంటర్స్ విభాగం అధ్యక్షులుగా టి.నరసింహ



మార్చి 07 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం కార్పెంటర్స్ విభాగం అధ్యక్షులుగా టి.నరసింహ నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జాకట విజయ్ శేఖర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం కార్పెంటర్స్ విభాగం అధ్యక్షులుగా టి.నరసింహను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా టి.నరసింహ, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టి.నరసింహకు సిడబ్ల్యుసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించండి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ



నస్పూర్ , మార్చి 07, ప్రజాపాలన: నస్పూర్ మండల కస్తూర్బా గాంధీ స్కూల్ చుట్టూ ప్రహారి గోడ, సిసి రోడ్ల నిర్మించాలని మండల ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేక పోవడం వలన పశువులు, మూగజంతువులూ వస్తున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ప్రహరి గోడ లేకపోవడంతో మద్యం తాగి అటువైపుగా వస్తున్నారని అన్నారు. స్కూల్ చుట్టూ సి.సి కెమెరాలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ పాష పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి





ఆసిఫాబాద్ జిల్లా మార్చి 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ సూచించారు. సోమవారం కెసిఆర్ కిట్ల పంపిణీలో భాగంగా జిల్లా ఆస్పత్రికి వెళ్లిన సందర్భంలో కొంతమంది గర్భిణీలకు రక్తం అవసరం అని తెలుసుకుని వెంటనే స్పందించి, కొంత మంది తో పాటు ఎంపీపీ కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల శరీరానికి కొత్త రక్తం రావడమే కాకుండా ఇతరులకు ప్రాణదానం చేసిన వారమవుతామని, ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భీమేష్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పార్స్ అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ గా తోకల మురళి మోహన్



మార్చి 07 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) పార్స్ అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ గా తోకల మురళి మోహన్‌నియమితులయ్యారు. సిడబ్ల్యుసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి, తోకల మురళి మోహన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తోకల మురళి మోహన్, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోకల మురళి మోహన్ ను నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల మనసులు గెలిచిన సేవాలాల్ క్రికెట్ టీమ్





బోనకల్, మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీల్లో బోనకల్ సేవాలాల్ టీమ్ ట్రోఫీ ను సాధించింది. టీమ్ సీనియర్ క్రీడాకారుడు బీజేపీ యువనేత ఎన్నారై బీపీ నాయక్ మాట్లాడుతూ ఇది టీమ్ సంయుక్త విజయమని, జీవితం కూడా క్రికెట్ ఆటలాంటిదేనని చివరివరకు పోరాడి ఆడితే విజయం తధ్యమని అన్నారు. మిగతా టీమ్ సభ్యులకు, ఆదరించిన ప్రజలకు, ఆశీస్సులు అదించిన మహిళా మూర్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తర్వాత ఊరెగింపుగా వెళ్ళిన టీమ్ సభ్యులు ట్రోఫీని సేవాలాల్ మహారాజ్ కు గ్రామ తండావాసులకు అంకితం ఇవ్వడం, ప్రైజ్ మనిలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు ఇవ్వడం కొసమెరుపు. ఇలాంటి అభ్యుదయ భావాలు ఉన్న యువకులను చూసి ప్రజలందరూ హర్షం వ్యక్తం చేసి వారి ఆశీస్సులను అందజేశారు.

## షేన్‌వార్న్‌ది సహజ మరణమే..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు పూర్తయినట్టు చెప్పారు. దర్యాప్తు అధికారులకు అటాప్సీ నివేదిక అందిందని, వార్న్‌ది సహజమరణమేనని అందులో పేర్కొన్నట్టు పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. 52 సంవత్సరాల షేన్‌వార్న్ శుక్రవారం థాయ్‌లాండ్‌లో గుండెపోటుతో మరణించినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కడి విల్లాలోని గదిలో అచేతనంగా పడి ఉన్న వార్న్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వార్న్ మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. అయితే, దర్యాప్తు అధికారులు ఆయన గదిని పరీక్షించినప్పుడు నేలపైనా, టవల్స్‌పైనా రక్తం మరకలు కనిపించడంతో వార్న్ మరణంపై అనుమానాలు రేకెత్తాయి. అయితే, అచేతనంగా పడి ఉన్న వార్న్‌కు వార్న్‌కు ఆస్తమాతోపాటు గుండె సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయని ఆయన కుటుంబ సభ్యులు చెప్పినట్టు కూడా తెలిసింది.

## హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి..

(మొదటి పేజీ తరువాయి)

అయితే తెలంగాణ ప్రభుత్వ సానుకూల విధానాలు, ఐటీ నిపుణుల లభ్యత వంటి కారణాలతో డేటా కేంద్రాలు ఏర్పాటుకు కంపెనీలు హైదరాబాద్ వైపు మొగ్గుచూపుతున్నాయి. అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌తోపాటు మరికొన్ని కంపెనీలు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇలా డేటా సెంటర్‌తో మరిన్ని ఉద్యోగాలు రానున్నాయి. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కే అవకాశం ఉంది.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన సర్కిల్ ఇన్స్పెక్టర్స్




మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి: స్నేహ ధర్మం పాటించే అవకాశం వచ్చిన సందర్భంలో స్పందించి ముందు నిలవడం ఎంతో అవసరం. మరీ ముఖ్యంగా స్నేహితుడి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలవడం స్నేహానికి మరింత విలువను ఇస్తుంది. ఇటీవల హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబ్ నగర్ రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రాఘవేందర్ గౌడ్ మరణించిన విషయం తెలిసిందే. 2009 బ్యాచ్ కు చెందిన రాఘవేందర్ మరణం అతని కుటుంబ సభ్యులతో పాటుగా, ఒకే శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన నేస్తాలకూ తీవ్ర ఆవేదన కలిగించింది. ఇటువంటి విషాద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని తలచిన బ్యాచ్ మేట్స్, తామంతా కలిసి ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు జమ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న (1103) రాఘవేందర్ స్నేహితులు అనుకున్నదే తడవుగా ఈ డబ్బును జమ చేస్తూ, తమకు దూరమైన స్నేహితుడి పిల్లల భవిష్యత్తు కొరకు ఆ కుటుంబానికి అందజేయనున్నారు. ఈరోజు మధ్యాహ్నం జరిగిన ఏకాదశ దిన కర్మ రోజున ఈ డబ్బును రాఘవేందర్ కుటుంబానికి అందయజేయడం జరిగింది. గతం లోను ఏలూరు రేంజ్ లో చనిపోయిన ఇద్దరు ఆఫీసర్స్ కి (55) లక్షలు వరకు, హైదరాబాద్ రేంజ్ లో సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ గా పని చేసి గత సంవత్సరం అబ్దుల్లాపుర్ మెట్ రోడ్డు ప్రమాదం లో చనిపోయిన లక్ష్మణ్ పిల్లలకు (45) లక్షలు వరకు రెండు రాష్ట్రాలు లో పనిచేస్తున్నా 2009 బ్యాచ్ పోలీస్ ఆఫీసర్స్ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో 2009 బ్యాచ్ సభ్యులు పాల్గొనడం జరిగింది..

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న , హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, మార్చి 2022


## ఆడబిడ్డలకు తెలంగాణ అండ

కుటుంబాన్ని సమర్ధంగా నడిపించే శక్తి ఒక్క మహిళకే ఉన్నది. ఆ సామర్థ్యాన్ని వంటింటికే పరిమితం చేయకూడదు. ఈ నాయకత్వ లక్షణాలు సమాజ ఉన్నతికి దోహదపడాలి. ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. అందుకే ఎప్పుడూ లేనంత ధైర్యం తెలంగాణ ఆడబిడ్డల్లో ఇప్పుడు కనిపిస్తున్నది. ఎన్నడూ చూడని ఆత్మవిశ్వాసం ఇప్పుడు వెల్లివిరుస్తున్నది. ఆడపిల్ల పుడితే చాలు మహా అదృష్టంగా భావించే స్థితి తెలంగాణలో వ్యక్తమవుతున్నది. మారిన మహిళల బతుకు చిత్రానికి తెలంగాణ మహిళే నిలువెత్తు నిదర్శనం. మార్చిన 8 'ప్రపంచ మహిళా దినోత్సవం'. ఈ ఉత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులు నిర్వహిస్తున్నది. దీనిద్వారా మహిళల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న ప్రేమను, గౌరవాన్ని తెలియజేస్తున్నదనటంలో సందేహం లేదు.'కడుపులో పడ్డ పసిగుడ్డు నుంచి.. పండంటి బిడ్డ'గా భూమి మీదకు వచ్చేదాన్క తల్లీబిడ్డలను కంటికి రెప్పలా కాపాడుతానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. శిశు, ప్రసూతి మరణాలు తగ్గాయి. ప్రభుత్వ సంకల్పం, నిరంతర పర్యవేక్షణ ఫలితమే తల్లీ బిడ్డలు ఆరోగ్యంతో పుట్టింటికి చేరుకుంటున్నారు.పుట్టిన బిడ్డకు ధనిక, పేద అనే తేడా ఉండకూడదనే సమున్నత ఆశయం ప్రభుత్వానిది. సంపన్నుల ఇళ్లల్లో పుట్టిన పిల్లలకు అందే సౌకర్యాలు ప్రతి గుడిసెలోనూ అందించాలన్న ఆలోచనకు వాస్తవరూపమే కేసీఆర్ కిట్. ఈ కిట్ అందుకున్న ప్రతి తల్లి తండ్రి కళ్లల్లో వెలకట్టలేని ఆనందం కనిపిస్తున్నది. దీనికితోడు మగబిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13 వేల నగదును అదనంగా ప్రభుత్వం అందిస్తున్నది. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనం దం రెట్టింపవుతున్నది. ప్రభుత్వం ఇప్పటివరకు 10,83,447 కేసీఆర్ కిట్లను లబ్ధిదారులకు అందజేసింది. ఇది దేశంలోనే సరికొత్త అధ్యాయం.బుడిబుడి అడుగులు వేసుకుంటూ బడికెళ్లే ఆడపిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం అందించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకున్నది. ఈ లక్ష్యం కూడా సత్ఫలితాలనిస్తున్నది. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేవిధంగా ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటుచేసింది. ఇవి నిలువెత్తు చైతన్యదీపికలుగా విరాజిల్లుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 10,95,529 మంది విద్యార్థినులు చదువుతున్నారు. తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూళ్లలో 11,133 మంది విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. వీటికి తోడు 475 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో 1,10,9 67 మంది విద్యార్థినులు ఉండగా వారి భవిష్యత్తు కు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ప్రభు త్వం కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఉన్నత విద్యలో కూడా ఉత్తమ అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో ఏర్పాటుచేసిన 30 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు మహిళా కళాశాలలే కావడం మహిళల విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న ప్రాధాన్యానికి అద్దం పడుతున్నది.ఆడబిడ్డలకు రక్షణగా 'షీ' టీమ్స్.. 'హాక్ ఐ' వంటి యాప్స్.. దేశంలోనే విప్లవాత్మకం. 'మీ భద్రత మా బాధ్యత' అన్న నినాదాన్ని నిజం చేసిన నేలగా తెలంగాణ దేశంలోనే తన ప్రత్యేకతను చాటుకున్నది. ఉన్నత చదువుల కోసం ఇస్తున్న ఉపకార వేతనాలు ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిరాళు ..ఒంటరి మహిళలకు 'ఆసరా'గా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్. దేశంలోనే తొలిసారిగా 1,32,504 మంది ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వంగా ప్రత్యేక గుర్తింపు సాధించింది తెలంగాణ ప్రభుత్వం. అంతే కాదు.. 4,19,765 మంది బీడీ కార్మికులు కూడా ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వం నెలా నెలా ఇస్తున్న పింఛన్‌ను అందుకుంటున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మా పెద్దకొడుకు కేసీఆరే అని సగర్వంగా ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆడబిడ్డలు మంచినీటి కోసం దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు వర్ణనాతీతం. ఆ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపారు ముఖ్యమంత్రి కేసీఆర్. తడారిన గొంతులను గోదావరి, కృష్ణాజలాలతో అభిషేకించే మహాయజ్ఞమే 'మిషన్ భగీరథ'. ఇది పల్లెలకే కాదు, మారుమూల గిరిజన తండాలకు చేరింది. ఈ మంచినీళ్ల విప్లవం దేశంలోనే ప్రతిష్టాత్మకం.తెలంగాణ మహిళాలోకం స్వశక్తితో ఎదగాలి, సాధికారత సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమమే వడ్డీ లేని రుణాలు. రాష్ట్రంలోని 3,77,531 స్వయం సహాయక సంఘాల్లోని 40,58,458 మంది సభ్యులకు ఏకంగా రూ.4,110 కోట్లను వడ్డీ లేని రుణాల కింద ప్రభుత్వం అందిస్తున్నది. ఈ చేయూతను అందుకొని, ఆర్థికంగా ఎదుగుతున్న తెలంగాణ ఆడబిడ్డలందరూ సమాజానికి స్ఫూర్తిప్రదాతలు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలన్న ఆలోచనతో వారి వేతనాలను పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. స్థానిక సంస్థల్లో మహిళలకు ఇచ్చిన 50 శాతం రిజర్వేషన్లు సీఎం కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం.ఆర్థికంగా, రాజకీయంగానే కాదు.. పారిశ్రామిక రంగంలోనూ.. మహిళలు సత్తా చాటాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం. అందుకే.. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రత్యేకంగా మహిళల కోసం 4 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేశారు. ఈ పార్కులు దేశానికే రోల్ మోడల్. ఇందులో 20,150 యూనిట్ల ఏర్పాటుకుగాను రూ.1,377 కోట్ల రాయితీలు ప్రకటించడం మహిళాశక్తిపై ప్రభుత్వానికున్న అపార నమ్మకాన్ని తెలియజేస్తున్నది. ఇండస్ట్రియల్ పార్కుల్లో మహిళలకు 10 శాతం భూమిని కేటాయించాలన్న నిబంధన ప్రత్యేకమైనది. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వీ హబ్' మొదలుపెట్టింది ప్రభుత్వం. దేశంలో అత్యధిక మహిళా పారిశ్రామికవేత్తలున్న రాష్ట్రమేది..? అని ఎవరడిగినా.. 'తెలంగాణ' అని సగర్వంగా జవాబు చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది!ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. మడమ తిప్పని మహా నాయకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరున్నది. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మహిళా లోకం తరపున ఆ మహా నాయకునికి చేతులెత్తి సలాం చేస్తున్న. ప్రతిఒక్కరిని తోబుట్టువుగా భావిస్తూ కంటికిరెప్పలా కాపాడుతున్న ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి. ఇంత గొప్ప విజన్ ఒక్క రాష్ట్రానికే పరిమితం కాకూడదు. దేశవ్యాప్తంగా మహిళలను సాధికారత దిశగా నడిపించేందుకు ఈ నాయకత్వం ఉపయోగపడాలి. ఆ రోజు రావాలని యావత్ దేశ మహిళా లోకం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నది.

## లాలించే చేయి ..పాలించే పగ్గాలను పట్టే రోజు?!



ఇంద్రాణి మామిడిపెల్లి

"లింగ సమానత్వ వ్యవస్థాపనే సుస్థిర భవిష్యత్తుకు సోఫానం" అన్న నేపథ్యాన్ని ఈ సంవత్సరం ఐక్యరాజ్య సమితి, మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకటించింది.1911 నుండి ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజున ,మహిళలు సామాజికంగా, సాంస్కృతికంగా, సాంకేతికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాధించిన ఘనతలను గణించి ఘనంగా జరుపుకుంటున్నారు.ఎక్కడ వెనుకబడి పోతున్నామో తెలుసుకుంటేనే , దాన్ని గుర్తించి అక్కడ ముందడుగు వేయగలిగే ప్రయత్నాలు చేస్తాము. సాధించిన వాటికి సంతోషపడటం తో పాటు, లొసుగుబాట్లు ఉన్నచోట ఇంకా సాధన చేయాల్సిన అవసరం కూడా ఉంది. సమస్త సృష్టి యొక్క ఆలనా, లాలనా చూసే అమ్మతనం, ప్రతీ రంగంలో పాలనా విషయంలో మాత్రం ఇంకా వెనక్కే పరుగులు పెడుతోంది.గణాంకాలను చూస్తే మహిళా సాధికారిత అనే కళ సాకారం ఇంకా చాలా దూరంగానే కనిపిస్తుంది.2011 ప్రకారం ప్రపంవ్యాప్తంగా 49.6% మహిళా జనాభా కలదు. మహిళా అక్షరాస్యత 82% మరియు పురుషుల అక్షరాస్యత 90%. అదే మన భారత దేశ విషయానికొస్తే 48.5% మహిళా జనాభా ఉండగా అందులో 65% అక్షరాస్యులుగా ఉన్నారు. పురుషులు 82% అక్షరాస్యత కలిగి ఉన్నారు.పురాణ పఠనాల్లో, వేదాల ప్రసంగాల్లో మహిళకు సమాన గౌరవం, ప్రాముఖ్యం, ప్రత్యేకత లభించిందని తెలుసుకున్నప్పుడు బాగానే ఉన్నాయి. కానీ నిజ జీవితంలో ఆ మాటలు కొన్ని ప్రాంతాలకు, కొందరు ప్రముఖులకు మాత్రమే పరిమితమై కూర్చున్నాయి.

**మహిళా సాధికారిత ప్రాముఖ్యం:**

ప్రాచీనకాలం నుండి మహిళా హక్కులు, వారి యొక్క సుస్థిరత, దీర్ఘకాలిక అభివృద్ధి కోసం సమాజం కృషి చేస్తూనే వుంది.ప్రపంచవ్యాప్తంగా 43% మహిళా జనాభా వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. ఇంటిని చక్కబెట్టి, పిల్లలకు మొదటి గురువుగా మారి, ఇంటా బయటా అన్నీ తానై జాతీయ ఉత్పత్తి లో పరోక్షంగా ఎన్నో రకాలుగా పాలు పంచుకుంటున్నారు.2012లో ఉన్న మహిళా జనాభాలో కేవలం 27% యువతులు మాత్రమే ఏదో ఒక ఉద్యోగంలో ఉన్నారు, అదే 2005 లో ఆ సంఖ్య 79% . ఏకంగా 20 మిలియన్ల మహిళలు (శ్రీలంక మొత్తం జనాభాకు సమానం) కార్మిక శక్తి నుండి తప్పుకున్నారు. ఒకవేళ పురుషులతో సమానంగా కార్మిక శక్తిలో పాలుపంచుకుంటే దేశ జిడిపి ఇప్పుడు ఉన్నదానితో పోలిస్తే 27% పెరిగే అవకాశం ఉందని ఎంఎఫ్ అంచనా వేసింది.ఒక యువతికి సామాజిక సాధికారిత అవసరం. తనకు సంబంధించిన నిర్ణయాలు,ఆరోగ్యపరమైన విషయాల్లో, ఆస్తి కొనుగోళ్లు, లావాదేవీలు, భవిష్యత్తు, విద్యా- వైద్యం, పెళ్లి, పిల్లలు,గర్భాధారణ, మొదలైన వాటిల్లో వారి సాధికారిత మెరుగు పడాలి. ప్రపంచంలో అధికంగా పితృస్వామ్య వ్యవస్థ ప్రభలంగా ఉండడం చేత అవేవీ యువతి చేతుల్లో లేవు. HDI ప్రకారం 2016 లింగ సమానత్వ సూచీలో 159 దేశాలలో మన దేశానికి 125 వ స్థానం.భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 చేత అందరికీ సమానంగా బ్రతికే హక్కు, ఆర్టికల్ 21 చేత వ్యక్తిగత స్వేచ్ఛా కల్పించింది. కానీ ఆ భాగ్యం ఎందరో అభాగ్యులకు అందని ద్రాక్షే.ఒక ఆడది ఆర్థికంగా నిలదొక్కుకోవడం తన ఆత్మ గౌరవానికి , స్వతంత్రతకు చాలా ముఖ్యం. ప్రకృతి వనరులు, ఆస్తి, ఆదాయం , ఆర్థిక స్థితి మొదలైనవి సమానంగా పొందే హక్కులు కల్పించండంలో కూడా వ్యవస్థలు విఫలం అవుతున్నాయి. మహిళలు ఇంట్లో చేసే పనికి ఎటువంటి ఆదాయం కల్పించబడదు, ఎక్కువ మంది మహిళలు ఇంటి పనులమీదే ఉంటారు కాబట్టి కర్మిక శక్తిలో వారి ప్రాతినిధ్యం తక్కువే,GDPలో వారి సహకారం తక్కువే. పని ప్రదేశాల్లో వారికి ఇబ్బందులు, లైంగిక వేదింపులు, అసమాన వేతనాలు,సంప్రదాయక కుటుంబాలలో ఇంటి బయట పనికి నిరాకరణ వంటివి ఇప్పుడున్న సమాజంలో ఇంకా ప్రభలంగానే ఉన్నాయి.ఒక మహిళ రాజకీయ పరమైన విషయాలలో సాధికారిత సాధించచడం సమాజ సమతుల్యాన్ని , సక్రమమైన నిర్ణయాలు తీసుకోవడానికి, వాటిని అమలు పరచడానికి అవసరం. ఇంటి పని తప్ప, రాజకీయానికి పనికి రారని , భౌతికంగా బలహీన పరులని, అన్ని పనులూ వారితో కావనే భ్రమలో ఉన్నవాళ్లు, స్త్రీ ఆధిక్యాన్ని ఓర్వలేని వారు అభివృద్ధికి అడ్డంకులు వేసే వారే. రాజకీయ పార్టీ టికెట్ల విషయంలో వివక్షలు చూపిస్తారు. దేశ జనాభాలో సగమున్నా, పార్లమెంట్ ప్రాతినిధ్యంలో 14% మాత్రమే ఉన్నారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కు సాధించి ఐదు దశాబ్దాలు గడిచినా ప్రజాస్వామ్య ప్రాతినిధ్యంలో మాత్రం అంత గొప్పగా మెరుగు పడలేదు.2013 లో 11% లోక్ సభలో మరియు 10% మాత్రమే రాజ్య సభలో మహిళలు అధికారం చేపట్టారు .243వ రాజ్యాంగ అధికరణ సవరణతో మహిళలకు పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్ లో 33% రిజర్వేషన్ నుండి 50% కి పెంచారు. దీనిద్వారా మధ్యప్రదేశ్, కేరళ, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, వంటి రాష్ట్రాల్లో రాజకీయంలో మహిళా ప్రాతినిధ్యం మెరుగు పడింది. కానీ మిగిలిన రాష్ట్రాలకు రిజర్వేషన్ యొక్క లాభం అందనే లేదు.న్యాయ పరమైన విషయాలలో, పదవులలో కూడా మహిళలు చాలా తక్కువగా ఉన్నారు. దిగువ న్యాయస్థానాలలో కేవలం 33% మహిళలు మాత్రమే ఉన్నారు, ఎగువ న్యాయస్థానాలలో 11.5% మత్రమే పదవిలో ఉన్నారు.మన దేశ ఉన్నత న్యాయాధిపతి గారు ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తపరిచారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 న్యాయాధికారులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే మహిళలు అని ఒక సందర్భంలో వాపోయారు.యూఏఈ యొక్క భారత రాయబారి మహ్మద్ అల్బన్న ఈ మధ్యే జరిగిన సభలో , తన ఎంబసీ సిబ్బందులలో 50% మహిళలే ఉన్నారని, అంతే కాక ఫెడరల్ కౌన్సిల లో 30% మరియు యూఏఈ క్యాబినెట్ లో కూడా 30% మహిళలే ఉన్నారని గర్వంగా పేర్కొన్నారు. అటువంటి దేశాలను ఆదర్శంగా మన భారతం తీసుకోవాలి. ఈ మధ్యే విడుదల చేసిన NFHS( నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే) లో అమ్మాయిలలో పోషకాహార లోపం ఎక్కువగా ఉందని తేల్చింది. మహిళల మరణాల రేటు 1000కి 40మంది, మరియు పురుషులది 38.4 ఉంది. 2011 లో 74.84 మిలియన్ భ్రూణ హత్యలు జరిగాయి. బాల్య వివాహ చట్టాలు ఉన్నా, పోయిన సంవత్సరం జరిగిన పెళ్లిళ్లలో సగం కంటే ఎక్కువ బాల్యవివాహాలే. కారోన దానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఈ మధ్యే మహిళా వృద్ధుల సంఖ్య సంఖ్య పెరుగుతుందని గణాంకాలు చెప్తున్నాయి. ఎక్కువ మంది నిరక్షరాస్యులు గా ఉండడం మూలంగా వారి కాళ్ళమీద వారు నిలువలేక పోతున్నారు.పౌష్టికాహారం లేక దుర్భర జీవితం గడిపే పరిస్థితులు నెలకొన్నాయి. ముందుకు వెళ్ళడానికి ఎన్నో అడ్డంకులు కానీ అవ్వన్నీ గుర్థంపబడని అడ్డంకులు. ప్రపంచ ఆర్థిక ఫోరం ప్రాకారం లింగ అంతరాలు ప్రతీ సంవత్సరం 3% పెరుగుతుందని తెలిసింది. వీటితో పాటు ఆడవారి మీద జరిగే అఘాయిత్యాలకు హద్దూ వద్దూ లేకుండా పోతుంది.NCRBని అనుసరించి ప్రతీరోజు సగటున 88 మానభంగాలు జరుగుతున్నాయని 2019 లో తెలిపారు. గృహహింస గురయ్యే ఆడవారి సంఖ్య కూడా ఎక్కువే. పోయిన సంవత్సరం లాక్ డౌన్ కారణంగా అవి మరింత పెరిగాయి.ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకొచ్చింది. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారాన్ని కూడా మన ముందు పెట్టింది. కానీ వాటిని అమలు పరచడంలో ప్రతీ సారి పడిపోతూనే ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఐదవ లక్ష్యం (SDG-5) 2030 లోపు లింగ సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా ముందుకు వెళ్తుంది. భేటీ బచావో భేటీ పడావో, ఉజ్వల, మహిళా శక్తి కేంద్రాలు, నిర్భయ చట్టం, దిశ ఆక్ట్, మొదలైన వాటిని ప్రభుత్వం ముందుకు తెచ్చింది. చట్టాలను తయారు చేసి, పాలసీలను ప్రతిపాదించి దేశంలో ప్రకటిస్తే సరిపోలేదు. వాటి అమలు అన్నిటికంటే ముఖ్యం. విద్యా వైద్యం మీద పెట్టుబడులు పెరగాలి. మహిళలకు సంబంచిన అవసరాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పరచాలి, వారికి కావాల్సిన భద్రతా మరియు రక్షణా విషయాలపై దృష్టి సారించాలి. వ్యాపార రంగాల్లో మహిళా వ్యవస్థాపకులు ముందుకు వచ్చేలా చేయాలి. గ్రామాల్లో మహిళా సంఘాలు , గ్రామీణ బ్యాంకులు వాటికి దోహద పడాలి. పని ప్రదేశాల్లో రక్షణ అమలు పర్చి, ఖచ్చిత ఆదాయం లేకపోయినా ఇల్లాలు శ్రమను గుర్తిచాలి. ఇంకా విడ్డూరంగా ఆడదానికి ఆడదే శత్రువని చాలా చోట్ల నిరూపించబడుతుంది. ప్రతీ అత్త , కోడలిని కూతురిలా చూడాలి అన్న మాట బాగా అనిపించినా అది జరగని పనే. కాబట్టి ఖనీసం కోడలిగా చూడటం నేర్చుకున్నా కుటుంబ వ్యవస్థలు బాగుంటాయి. సమతుల్యం లేకపోతే పర్యావరణమైనా , ప్రపంచంలో ఏ వ్యవస్థైనా ప్రాణం లేనిదిగా మారాల్సిందే. అలాంటిది సృష్టి జీవనానికి కారణమైన ఆలు మగల జనాభా సమతుల్యంగా లేకపోతే నేడుకి రేపు కరువే. అమ్మగా తన పిల్లల్ని నడిపించి సరైన బాటను వేసిన తాను ,సమాజాన్ని నడపడానికి ఇంకెంత జాగ్రత్త పడుతుంది!. ఆడవారిని నడిపించడం, వారితో కలిసి పని చేయడం చిన్నచూపు , చేతకాని తనం కావు. అదే పరిపక్వత కలిగిన సమాజ లక్షణం అన్న అలోచన మగవారిలో రావాలి. మహిళా సాధికారిత అన్న మాట ప్రతీ మీటింగులో బల్ల గుద్ది చెప్పేస్తారు. నిజమైన సాధికారిత కల్పించడానికి మాత్రం ముందుకు వచ్చేవారు తక్కువ. సముద్రాల మీద వర్షం పడితే లాభం లేదు, అలాగే చేయూత ఇవ్వాల్సిన చోట ఇవ్వకుండా మాటలు మత్రమే కోటలు కడితే సరిపోదు. అమ్మాయి జీవితం చాలా దుర్భలమైనది. ఏ తప్పు జరిగినా ఆడవారిపై వేలెత్తి చూపడం చూసన్తూనే ఉన్నాం.అన్ని సమస్యలకు కేంద్రంగా నిలబెడతాం. అన్నీ తట్టుకుని నిలబడాలని ఒక్క అడుగు ముందుకు వేస్తుంది. ఆ అడుగుకు సాయం రాకపోయినా పర్వా లేదు, కనీసం అడ్డు రాకుండా ఉంటే సరిపోతుంది. తనకు తాను నిలబడగలదు. అదే అడుగుకు ఒక్క చెయ్యి సాయం అందించినా ఆమె చెయ్యి ఈ అవనిని పాలిస్తుంది. ఒకే రెక్కతో పక్షి విహంగంలో విహరించడం అసాధ్యం. అమ్మాయి కూడా అభివృద్ధి చెందితేనే ఆ దేశం ఖ్యాతి విహంగ వీధుల్లో వర్ధిల్లుతుంది

## స్త్రీవాద ఉద్యమాలు - భారత మహిళల పాత్ర



నేటి భారతీయ మహిళ విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతీ, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో పాల్గొంటోంది. పదిహేనేళ్ళపాటుభారతదేశపు ప్రధానమంత్రిగాఉన్నఇందిరా గాంధీప్రపంచంలో ప్రధానమంత్రిగా ఎక్కువకాలం పని చేసిన మహిళ. స్త్రీ శక్తిని తక్కువగా అంచనా వేసే ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా అంత పెద్ద దేశాన్ని, అంత మంది ప్రజలను, తనకున్న తక్కువ అనుభవంతో ఎలా పరిపాలిస్తుందో ప్రపంచం మొత్తం గమనిస్తోంది. వారందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఆమె కొద్ది కాలంలోనే తన సమర్థతను నిరూపించుకుంది. బ్యాంకులు జాతీయం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పడం, గరీబీ హటావో, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలతోప్రజల మన్ననలు పొందారు.భారతదేశపు రాజ్యాంగం భారతీయ మహిళలందరికీ సమానత్వం (ఆర్టికల్ 14), రాష్ట్రాన్ని బట్టి ఎటువంటి వివక్షా చూపించకుండా ఉండడం, అవకాశంలో సమానత్వం, సమాన పనికి సమాన జీతం మొదలైన హామీల నిస్తున్నది. రాష్ట్రాలు స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక సదుపాయాలను అందించే వీలు కలుగజేస్తుంది. మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను త్యజించాలనిసూచిస్తోంది. అలాగే స్త్రీలకు ప్రసూతి సెలవలు ఇవ్వడానికి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడాన్ని అనుమతిస్తుంది. 1970 చివరిలో భారతదేశంలో స్త్రీవాద ఉద్యమం ఊపందుకుంది. మహిళా సంఘాలను దగ్గరికి చేర్చిన జాతీయ స్థాయి సమస్యలలో మొదటిది, మథుర రేప్ కేసు. మథుర అనే అమ్మాయిని పోలిసు స్టేషన్లో రేప్ చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను విడుదల చేయడం 1979-1980లో విస్తృతంగా నిరసనలను ఎదుర్కొంది. జాతీయ మీడియా ద్వారా నిరసనలకు విస్తృత ప్రాచుర్యం లభించింది. ఇవి ఎవిడెన్స్ చట్టం, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్ లలో కస్టోడియల్ రేప్ అనే అంశాన్ని చేర్చాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వాలకు కలిగించాయి.ఆడ శిశు భ్రూణ హత్యలు, లింగ వివక్ష, మహిళా ఆరోగ్యం, స్త్రీ అక్షరాస్యత వంటి అంశాల మీద మహిళా ఉద్యమకారులు ఏకమయ్యారు. ఆల్కహాలిజం తరచుగా భారతదేశంలో మహిళల మీద హింసతో ముడిపడి ఉండటంతోఅనేక మహిళా సంఘాలు మద్యపాన నిషేధ ప్రచారాన్ని ప్రారంభించాయి. నెల్లూరు జిల్లాలో మొదలైన మద్యపాన వ్యతిరేక ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ మార్పిడి అలాగే మిగతా రాష్ట్రాలలోకొంత మార్పు వచ్చింది.చాలామంది ముస్లిం మహిళలు షరియత్ చట్టం క్రింద స్త్రీల హక్కుల గురించి మూల సిద్ధాంత నాయకుల అభిప్రాయాన్ని ప్రశ్నించి మూడుసార్లు తలాక్ చెప్పే పద్ధతి ని విమర్శించారు.1990లో విదేశీ దాతల ఏజన్సీల ద్వారా నిధులతో క్రొత్త మహిళా-సంబంధిత ఎన్జీఓ లు ఏర్పడ్డాయి. సెల్ఫ్-ఎంప్లాయ్డ్ వుమెన్స్ అసోసియేషన్ వంటి స్వీయ-సహాయ గ్రూపులు, ఎన్జీవోలు భారతదేశంలో మహిళల హక్కులలో ప్రధానపాత్ర పోషించాయి. చాలామంది మహిళలు స్థానిక ఉద్యమాలలో నాయకురాళ్ళుగా అవతరించారు. ఉదాహరణకు నర్మదా బచావో ఆందోళనకి సంబంధించిమేధా పాట్కర్‌గారు. భారత ప్రభుత్వం 2001 సంవత్సరాన్ని మహిళా సాధికార సంవత్సరం -స్వశక్తిగా ప్రకటించింది.మహిళా అధికార జాతీయ విధానం 2001లో అమల్లోకి వచ్చింది. 2006లో ఇమ్రానా అనే ముస్లిం రేప్ బాధితురాలు మీడియాలో ఎక్కువ ప్రచారం పొందింది. ఇమ్రానా తన మామ చేతిలో అత్యాచారానికి గురయ్యింది. కొంతమంది ముస్లిం పెద్దలు ఇమ్రానా తన మామని పెళ్ళి చేసుకోవాలని తీర్పు ఇవ్వడం తీవ్ర నిరసనలకు దారితీసింది. చివరికి ఇమ్రానా మామకి 10 సంవత్సరాల జైలు శిక్ష పడింది. ఈ తీర్పును అనేక మహిళా సంఘాలు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు స్వాగతించాయి. 2010 మార్చి 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవం తరువాతి రోజు రాజ్యసభ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది, ఇది పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభల్లోనూ మహిళలకు 33% రిజర్వేషన్ను అందిస్తుంది

**డా. యం. అఖిల మిత్ర, గౌతమ్ బుద్ధ అభివృద్ధి సమాఖ్య**

# బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగులకు మొండిచెయ్యి




ఇబ్రహీంపట్నం మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022- 23 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకుండా ప్రభుత్వం మోసం చేసిందని, తక్షణమే బడ్జెట్ను సవరించి వికలాంగుల సంక్షేమానికి 5 శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. 2,56,958 కోట్ల బడ్జెట్లో 5 శాతం ప్రకారం 12847.92 కోట్లు వికలాంగుల సంక్షేమానికి కేటాయించాలి. ఆసరా పింఛన్ల కోసం 2021-22 బడ్జెట్లో కేటాయించిన 11,728 కోట్ల నిధులనే ప్రస్తుత ( 2022-23) ఆర్థిక సంవత్సరానికి కూడా 11728 కోట్లనిధులు మాత్రమే ఆసరా పింఛన్ల కోసం ప్రభుత్వం కేటాయించింది. 2018 నుండి ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 3.51లక్షల మంది ఉన్నారు వీరందరికీ ఏప్రిల్ నుండి పింఛన్లు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది నిధులు కేటాయించకుండా పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పడం ఆసరా లబ్ధిదారులను మోసం చేయడం తప్ప మరొకటి కాదు. గత సంవత్సరం బడ్జెట్లో స్త్రీ, శిశు, మహిళా, వికలాంగుల సంక్షేమానికి 1702 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో ఎలాంటి నిధులను ప్రభుత్వం కేటాయించలేదు వివిధ వ్యాపారాల్లో రిజర్వేషన్ అమలు చేసే దానిలో వికలాంగుల ప్రస్తావన లేకపోవడం ద్వారా రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలను ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది వికలాంగులు ఉన్నారు వీరి సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి బడ్జెట్ కేటాయింపులు నిదర్శనం అనేక కులాల వారికి బడ్జెట్లో నిధులు కేటాయించిన ప్రభుత్వం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సమాజంలో వివక్షకు గురవుతున్న వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దురదృష్టకరం. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్లకు నిధులు కేటాయించిన ప్రభుత్వం వికలాంగుల వివాహ ప్రోత్సాహానికి ఎందుకు నిధులు కేటాయించలేదు స్వయం ఉపాధి కోసం అర్హులైన వికలాంగులకు 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదు స్వయం ఉపాధి పథకాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే నిధులు ఎందుకు కేటాయించలేదు. పరికరాల కోసం అనేకమంది ఎదురుచూస్తుంటే బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం ద్వారా పరికరాల కోసం ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలింది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను పరిశీలిస్తే కాంట్రాక్టర్లు, కమీషన్ల కోసమే బడ్జెట్ ఉందనిపిస్తుంది వికలాంగుల సంక్షేమం కోసం ఉన్నా 2016 ఆర్ పి డి, మానసిక వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, నేషనల్ ట్రస్టు వంటి చట్టాలు అమలుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిబంధనలు రూపొందించి లబ్ధిదారుల ఎంపిక పై కసరత్తు చేస్తుంది కానీ ఈ బడ్జెట్లో దానికోసం ఎలాంటి నిధుల్ని కేటాయించలేదు. ప్రభుత్వానికి ప్రచారం తీసుకువచ్చే అనేక పథకాలకు బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించడం మీద ఉన్న శ్రద్ధ వికలాంగుల సంక్షేమ మీద లేదు. వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతున్న దానికి ఆచరణలో జరుగుతున్న దానికి పొంతన లేదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి వికలాంగుల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేస్తుంది.

**రేపు జిల్లా వ్యాప్తంగా బడ్జెట్ పత్రాల దగ్ధం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమం విస్మరించిన దానికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మార్చి 8 నాడు బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపు నిస్తుంది

## పార్క్ స్థలం ఆక్రమించిన కౌన్సిలర్ భర్త

**16వ వార్డు గంగారం ప్రజలు**



వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : పార్క్ కొరకు కేటాయించిన స్థలాన్ని కౌన్సిలర్ భర్త ఆక్రమించారని 16వ వార్డుకు చెందిన గంగారం ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ కు సోమవారం ఫిర్యాదు చేశామని ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ భర్త కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బూతులు తిడుతున్నారని ఆరోపించారు. పార్క్ స్థలాన్ని ఎందుకు ఆక్రమిస్తున్నారని 16వ వార్డు ప్రజలు కౌన్సిలర్ భర్తను అడిగితే మీరు ఎవరికి చెబుకుంటారో చెప్పుకోండని బెదిరిస్తున్నారని ప్రధాన ఆరోపణ చేస్తున్నారు. కౌన్సిలర్ భర్త పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కు, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ కు నేరుగా ఫిర్యాదు చేశామని వార్డు ప్రజలు తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కి, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపామని స్పష్టం చేశారు.

## దెందుకూరు ఖమ్మంపాడులో మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం



మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం దెందుకూరు గ్రామంలో సోమవారం నాడు పిహెచ్సి పరిధిలో ఉన్న అన్ని సబ్ సెంటర్స్ లో వైద్యులు డా శశిధర్ ఆధ్వర్యంలో వివిధ పారా మెడికల్ సిబ్బంది ద్వారా మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం అనగా సంపూర్ణముగా అన్ని టీకాలు క్రమపద్ధతిలో వేయుంచుకొని పిల్లలను మరియు గర్భిణీ స్త్రీ లను సర్వే ద్వారా గుర్తించి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ద్వారా వారికీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి స్థానిక ఎఎన్ఎమ్ ఆశ అంగన్వాడీల ద్వారా డ్రాపౌట్ పిల్లలకు సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు వేయుస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది పిహెచ్ఎన్ రమాదేవి హెచ్ఈఒ సనా గోవింద్ పిహెచ్సి పరధిలో అన్ని హెల్త్ సబ్ సెంటర్స్ ప్రోగ్రాం మానిటరింగ్ చేయగా దెందుకూరు ఖమ్మంపాడు సబ్ సెంటర్ను హెచ్ఎస్ లంకా కొండయ్య, మధిర మరియు సబ్ సెంటర్స్ ను హెచ్ఎస్ సుబ్బలక్ష్మి మరియు మడుపల్లి మహాదేవపురం హెల్త్ విజిటర్ బి కౌసల్య పర్యవేక్షణ చేస్తున్నారు. హెల్త్ అసిస్టెంట్ లు నాగేశ్వరరావు జి శ్రీనివాస్ రావు ఎఎన్ఎమ్ లు జయమ్మ భారతి, విజయకుమారి, విజయలక్ష్మి,సిహెచ్ విజయకుమారి, అరుణ, రాజేశ్వరి,నాగమణి, సునీలారాణి వై లక్ష్మి ఆశ కార్యకర్తలు అంగన్వాడీ లు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ ఐఏఎస్‌లను సన్మానించిన సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి




ఇబ్రహీంపట్నం మార్చి 7 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ట్రైనీ ఐఏఎస్లు గ్రామానికి విచ్చేయడం జరిగింది వారికి సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారు సన్మానం చేసి స్వాగతించరు అనంతరం గ్రామంలోని పలు సమస్యల గురించి ట్రైనింగ్ ఐ.ఏ.ఎస్ లతో గ్రామ పంచాయతీ ఆఫీస్ లో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, క్రాంతి కిరణ్, ఎంపీ ఓ, ఎం ఈ ఓ, ఏ పీ ఓ, మరియు ఆర్ ఐ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆశా వర్కర్లకు మరియు అంగన్వాడి టీచర్ ఆయాలకు సన్మానం చేయడం జరిగింది.

## నివాళులర్పించిన నాగా సీతారాములు..



ఏన్కూరు, మార్చి 7 (ప్రజా పాలన న్యూస్ ): కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో బూరుగు మురళి మాతృమూర్తి బూరుగు సరోజనమ్మ ధశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాగా సీతారాములు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, రాచబంటి.బాబు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, మార్చి 7 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలం లోని అంబేద్కర్ నగర్ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, రామ దంపతుల కుమారుడు సాహస్ (జయ్) కి అన్న ప్రసన్న వేడుకకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ.శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, టి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డం.వీరమోహన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర. వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి.భద్ర రాజు,సర్పంచుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారపోగు. వెంకట్,టి.ఆర్.ఎస్ జోన్ అధ్యక్షుడులు దిరిసాల.దాసురావు, బద్దం.కోటిరెడ్డి,టి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు జి.వి.ఆర్ పాల్గొన్నారు.

## దళిత బంధుకు నిధులు పెంచాలి




ఇబ్రహీంపట్నం మార్చ్ 7 ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర శాసన సభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు 2022.23 సం.గాను ప్రవేశపెట్టిన రాష్ట్ర మొత్తం బడ్జెట్ 2,56,958.51కోట్ల రూ.లకు గాను 33,937,కోట్ల రూ. లు కోట్లు సుమారు 24 శాతం షెడ్యూల్ కులాల ప్రత్యేక అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షణీయమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)రంగా రెడ్డి జిల్లా కమిటీ తెలిపింది. ఈ మేరకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి. సామెల్ గారు మాట్లాడుతూ...దళిత బంధు కోసం 17.700 కోట్ల రూపాయల కేటాయించడం వల్ల దాని లక్ష్యం నెరవేరదని అందుకోసం దళిత బంధుకోసం కనీసం 30వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎమ్మెల్యేల ద్వారా కేవలం గులాబీ కార్యకర్తలకే కట్టబెట్టే పద్ధతి కొనసాగుతుందని దానిని సవరించి జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు 118 నియోజకవర్గాలలో 11,800 కుటుంబాలకు వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి 2లక్షల కుటుంబాల దళిత బంధు ఇస్తామంటేరాష్ట్రంలో 18లక్షల కుటుంబాలకు దళిత బంధు దక్కాలంటే ఇంకా ఎంత కాలం పట్టాలని ప్రశ్నించారు. తక్షణమే అర్హులందరికీ దళిత బంధు వచ్చే విధంగా బడ్జెట్ నిధులు పెంచాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది గత7ఏండ్లలో 86 వేల కోట్ల రూపాయలు ఎస్సి ప్రత్యేక అభివృద్ధి క్రింద కేటాయించి 55వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించిందని అంటే సుమారు 31వేల కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మురిగిపోయాయని చెప్పారు ఆ నిధులను ఈ వార్షిక బడ్జెట్ లోకలిపి ఖర్చు చేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది .3ఎకరాల భూమి కోసం బడ్జెట్ లో కేటాయింపులు లేకపోవడం అంటే ఆ పథకాన్ని పూర్తిగా ఎత్తేస్తుందా అనే అనుమానం కలుగుతు%శీ%దన్నారు.ఎస్సి కార్పోరేషన్ రుణాల కోసం తగినన్ని నిధులు కేటాయించి ఏ రకమైన షరతులు లేకుండా నేరుగా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలని చెప్పారు పెరుగుతున్న ధరలకనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది జీ ఓ నెంబర్ 342 ను సవరించి 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేసింది ప్లాన్ క్రింద కేటాయించిన ప్రతీ పైసా దళితుల మౌలిక ప్రత్యక్షప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దారి మళ్లించకుండా కొత్తవిది%శీ%చకుండా చిత్తశుద్ధి తో అమలు చేయాలని కేవీపీఎస్ డిమాండ్,

## నిధుల విడుదలకై మంత్రి దయాకర్ రావుకు వినతిపత్రం సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని మినిస్ట్రీ క్వార్టర్స్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో నిధుల విడుదలకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం బడ్జెట్ లో 500 కోట్లు ప్రకటించి అందులో 250 కోట్లు విడుదల చేశారని మిగిలిన 250 కోట్లు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరారు. అంతేకాకుండా తాము ఎన్నికైన అప్పటినుండి ఆత్మగౌరవ సమస్య పరిష్కారంపై నిరంతరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని మొత్తం 36 డిమాండ్లలో ప్రధానమైనవి అందులో 6 డిమాండ్లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఎంపీటీసీ కి అభివృద్ధి నిధుల కింద ఏటా 20 లక్షల చొప్పున మొత్తం 1200 కోట్లు బడ్జెట్లో కేటాయించాలని కోరిన ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. మన ఊరు మన బడి ప్రణాళిక కమిటీ లో చైర్మన్లుగా నియమించాలని, గ్రామ పంచాయతీలు గౌరవప్రదమైన సీటు గది, ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరణ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఎంపిటిసి సభ్యునికి 15000 గౌరవ వేతనం పెంచాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ద్వారా ఎన్నికైన ఎమ్మెల్సీల నిధులు జిల్లా మండల పరిషత్ ల ద్వారా కేటాయించాలి కోరమన్నారు. ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే యాకయ్య ,కోశాధికారి మన్నె రాజు, రాష్ట్ర నాయకుడు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకే జవాబుదారీతనంగా ఉంటా..

**తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర..**



తల్లాడ, మార్చి 7 (ప్రజా పాలన న్యూస్): ప్రజలు ఎంతో నమ్మకంతో తనను మూడుసార్లు అసెంబ్లీకి పంపించారని, వారికే జవాబుదారితనంగా ఉంటా తప్పా చోటామోటా నాయకులకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం తల్లాడలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలోనూ.. నిరుపేదలకు అండగా ఉండటంలోను పోటీ పడాలి తప్పా విధ్వంసకర రాజకీయాలు చేయకూడదన్నారు. అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం తనదని, గతంలో తనకు వ్యతిరేకంగా పనిచేసిన వాళ్ళని కూడా కలుపుకొని పోతున్నానని గుర్తుచేశారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేల పనితీరును, తన పనితీరును ప్రజలందరూ గమనిస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని, వారికే జవాబుదారితనంగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.


## కొత్తూరి స్వామి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మంచిర్యాల టౌన్,మార్చి07, ప్రజాపాలన: పట్టణంలోని శ్రీమిత్ర హాస్పిటల్ యందు కొత్తూరు స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కొత్తూరి రాజేశ్వరి, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల్ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, యువ నాయకుడు,నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వామి పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, ఆపద సమయంలో ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల మరో జన్మ ఇచ్చిన వారవుతారని, రక్తదాతలె నిజమైన హీరోలని అభివర్ణించారు. స్వామి పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరొన విపత్కర పరిస్థితుల్లో పలు రకాల సామాజిక సెవలు చేశారని చెప్పారు. నిరుపేదలకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్ర హాస్పిటల్ మేనేజ్మెంట్ సాయి ప్రసాద్, వార్డ్ కౌన్సిలర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ మంజూరుతో వికారాబాద్ ప్రజల కల నెరవేరింది

**రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్**



వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : బడ్జెట్ లో వికారాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు పట్ల రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డిలకు శుభప్రద్ పటేల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును సీఎం కేసీఆర్ అందిస్తున్నారని శుభప్రద్ పటేల్ కొనియాడారు. మెడికల్ కాలేజ్ మంజూరు తో వికారాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని శుభప్రద్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు.

## వాగ్దానం నేరవేర్చకపోతే అసెంబ్లీ ముట్టడి

**తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య**



జన్నారం రూరల్, మార్చి 07, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కేసిఆర్ 2014 సంవత్సరంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితికి ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని లేని యెడల అసెంబ్లీ ని ముట్టడిస్తామని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కేసిఆర్ తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కోసం 500 కోట్లతో బడ్జెట్ కేటాయించి ఉత్తర్వులు జరిచేయలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సేపూరి గోపాల్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరుగు మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అమరగొండ తిరుపతి, జన్నారం మండల ప్రధానకార్యదర్శి దూమల్ల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జునుగురి వెంకటేష్, సలహాదారు వేముల నాగేష్, రొటిగుడా గ్రామ కమిటీ అధ్యక్షులు పులిశెట్టి నాగేష్, , బాదంపెల్లి గ్రామ కమిటీ సభ్యులు దావుల సత్యనారాయణ, జునుగురు రామన్న తదితరులు పాల్గొన్నారు.

# అమాత్య.. అమీర్ పేట ఆసుపత్రిపై కరుణించయ్యా..

## ◆ఆసుపత్రి గొప్పగా ఉన్నా అందులో ఎక్విప్‌మెంట్, ల్యాబ్ ఫెసిలిటీ, మందుల కొరత

## ◆మంత్రి తలసానికి మొర పెట్టుకుంటున్న అమీర్ పేట వాసులు

**సత్యకిషోర్ కాంచనపల్లి**
**హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత రద్దీ ప్రదేశం, అన్ని రకాల ప్రజలు కలిసి ఉండే ప్రదేశం, ఐటి కోచింగ్ సెంటర్ లకు నిలయమైన ప్రదేశం, ఎన్నో,ఎన్నెన్నో హాస్టల్ లు ,అందులో కోచింగ్ తీసుకునే యువతతో ఎప్పుడూ కిటకిటలాడే ప్రదేశం అంటే ఠక్కున గుర్తొచ్చేది అమీర్ పేట.అటువంటి అమీర్ పేటలో స్థానిక ఎం ఎల్ ఏ గా గెలుపొంది మంత్రి అయిన తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా కొన్ని కొన్ని పనులు అసంపూర్తిగా జరుగుతున్నాయా అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది.అందులో ప్రధానంగా వినిపించేది అమీర్ పేట నడిబొడ్డున నిర్మించిన 50 పడకల ప్రభుత్వాసుపత్రి,దీనికి ఏం శాపం తగిలిందో ఏమో కానీ అన్ని పనుల్లో జాప్యమే.మొదట హాస్పిటల్ కట్టడానికే చాలా ఏళ్ళు పడితే హాస్పిటల్ కట్టాక అది ప్రారంభోత్సవం చేయడానికి మరి కొన్నేళ్ళు పట్టింది.తీరా ప్రారంభోత్సవం జరిగే రోజు అది ప్రారంభోత్సవంలా కాకుండా రెండు పార్టీల మధ్య గొడవలా తయారయ్యి ఎలాగోలా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఇక ఇప్పుడు హాస్పిటల్ ప్రారంభమయ్యాక డాక్టర్ లు ఉన్నా కూడా సదుపాయాలు, ఎక్విప్ మెంట్ లేక హాస్పిటల్ ను ప్రజలు సంపూర్ణంగా ఉపయోగించుకోలేని పరిస్థితి. హాస్పిటల్ ప్రారంభమైన మొదట్లో ఇద్దరు,ముగ్గురు మాత్రమే క్లీనింగ్ సిబ్బంది ఉండగా ఈ మధ్యనే ఒక ప్రైవేట్ కంపెనీ కి కాంట్రాక్టు ఇవ్వగా మరికొంత మంది సిబ్బంది జత కలిశారు.ఇక ఇందులో పనిచేస్తున్న డాక్టర్ల విషయానికొస్తే మొత్తం 16 మంది పని చేస్తుండగా అందులో 10 మంది పర్మినెంట్ వారు ఉండగా వారిలో ఆరుగురు సివిల్ సర్జియన్ లు,ముగ్గురు రెగ్యులర్ వారు ఉన్నారు. మిగతా ఆరుగురు కాంట్రాక్టు లో పనిచేస్తున్న డాక్టర్లే.ఈ హాస్పిటల్ లో డెలివరీలు తప్ప,జనరల్ సర్జరీ లు ఇప్పటికీ కూడా ప్రారంభం కాలేదు.ఇందుకు సిబ్బంది చెప్తున్న






ప్రధాన కారణం ఎక్విప్ మెంట్ లేకపోవడమే.కనీసం ఫర్నిచర్ కూడా లేకపోవడం,చివరికి ఐవి సెట్ లు కూడా లేవని సిబ్బంది పేర్కొనడం కొసమెరుపు. ఇప్పటి వరకు నెలకు మూడు లక్షల నిధులు మాత్రమే ఉన్నా కూడా గత నెలలో 86 ఐపీ,2600 ఓపి,12 డెలివరీ లు(5 సిజేరియన్,7 నార్మల్),6 ఫోటో థెరపీ లు,120 ఈసిజిలు చేసిన డాక్టర్ల ను నిజంగా అభినందించాల్సిందే. ఈ ఆసుపత్రిలో ఇంకా ల్యాబ్ సౌకర్యం ప్రారంభించలేదు.టి హబ్ కొరకు కొన్ని గదులు కేటాయించినా నేటికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.మందులకు బడ్జెట్ కేటాయించలేదు.పేషెంట్ లకు యాంటీబాటిక్ మందుల కొరత అధికంగా ఉండడంతో డాక్టర్ల కు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి.ఇక ఇన్ పేషెంట్ లకు భోజన వసతి ఇంకా ప్రారంభం కాకపోవడంతో బయటి నుంచే ఆహారం తీసుకుని రావాల్సిన స్థితి. ఇంత జరుగుతున్నా స్థానిక నాయకులు ఏం చేస్తున్నారని నిజంగా ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి. స్థానిక కార్పొరేటర్ బీజేపీ నుండి గెలుపొందిన ఆమె కావడం,గెలిచిన కార్పొరేటర్ కూడా శానిటేషన్ కార్యక్రమాలపై చూపిస్తున్న శ్రద్ధ డివిజన్ లోని ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలపై పెట్టకపోవడం,ఓడిన అధికార పార్టీ మాజీ కార్పొరేటర్ ప్రారంభోత్సవం నాడు, మళ్ళీ కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పేషెంట్ లకు పండ్ల పంపిణీ కి తప్ప ఈ ఆసుపత్రి వైపు చూసిన దాఖలాలు లేవని ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. ఈ ఆసుపత్రి విషయంలో మొదటి నుండి శ్రద్ధ కనపరిచింది ఒక్క మంత్రి తలసాని మాత్రమే అని,ఆయన వరకు ఈ సమస్యలన్నీ ఎవరూ తీసుకెళ్లక పోవడం వల్లే ఈ సమస్య అని ప్రజానీకం చర్చించుకుంటున్నారు. అందుకే మంత్రే చొరవ తీసుకుని ఈ ఆసుపత్రికి కావలసిన ఎక్విప్ మెంట్ ను,మందులను,ల్యాబ్ సౌకర్యం వంటివి ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.ఆసుపత్రి ఇంత గొప్పగా కట్టినా,అంతమంది డాక్టర్లు పనిచేస్తున్నా డివిజన్ ప్రజలకు పూర్తి స్థాయిలో ఈ ఆసుపత్రి అందుబాటులోకి రాలేదన్నది మాత్రం వాస్తవం. త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఆశిద్దాం.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : ప్రజావాణికి వచ్చే సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిఖిల తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో తహసీల్దార్లతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 218 మంది ప్రజలకు సంబంధించిన ధరణి, దళిత బంధు, రైతుబంధు, డబుల్ బెడ్రూమ్, వైద్య ఆరోగ్య శాఖ, సీసీ రోడ్డు ,ఎస్సీ కార్పొరేషన్ , సమస్యలకు దరఖాస్తులను జిల్లా కలెక్టర్ నిఖిల స్వీకరించారు. ధరణి సమస్యలపై ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించుటకు తహసీల్దార్లను ఆదేశించారు. ఇందులో ధరణికి సంబంధించిన దరఖాస్తులు తహసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత తహసీల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, ఆర్డిఓ విజయకుమారి, తాండూర్ ఆర్డిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ ఓ హరిత అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమం...



సారంగాపూర్, మార్చి 07 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రోజున ఉదయం 10:30 గం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కాంతారెడ్డి ట్రస్టు ధర్మకర్త పోరండ్ల శంకరయ్య సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున అర్చకులు ధర్మకర్తలు సిబ్బంది రవి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో ఎయిడ్స్ పై కళాకారులు జానపద నృత్యం



మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధిజిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు ఎయిడ్స్లొకలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ పర్యవేక్షణలో ఈ రోజు మధిర పట్టణంలోని. కాంప్లెక్స్ ఎన్టీఆర్ లేబర్ అడ్డా మరియు ఎస్బిఐ బ్యాంక్ ఆవరణం దగ్గర పోలూరి రాము జానపద కళాబృందం పలు సెంటర్లలో హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మధుర అంశాలపైన పల్లె సుద్దులు కళారూపం ద్వారా హెచ్ ఐ వి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కాండం యొక్క ప్రాధాన్యత సుఖ వ్యాధుల లక్షణాలు సురక్ష క్లినిక్ మరియు రక్త దానము . ఫ్రీ పీ టి సి టి గురించి హెచ్ఐవి వ్యాధి ద్వేషించడం హెచ్ఐవి వచ్చిన వారిని అభిమానించండి మరియు కరోనా గురించి తగు జాగ్రత్తలు తీసుకొని మా స్కూలు ధరించాలని చేతుల్ని శుభ్రంగా కడుక్కొని భౌతిక దూలాన్ని పాటించాలని మరియు1097 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఇంకా పూర్తి వివరాలు తెలుసుకోవాలని పల్లె సుద్దులు కళారూపం ద్వారా కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ మనోరమా గారు మరియు కౌన్సిలర్ సల్మాన్ రాజు ఎల్ శ్రీనివాసరావు జాగృతి స్వచ్ఛంద సంస్థ హూ ఆర్ డబ్ల్యూ దివ్య మరియు కళాకారులు పోలూరి రాము నందీశ్వర రావు సత్య.

# భీమా చెక్కు అందజేత



కొడిమ్యాల, మార్చి 07 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచకొండ సతీశ్, కొద్దిరోజుల క్రితం కరోనాతో మృతి చెందాడు. గతంలో సతీష్ జగిత్యాల ఎల్ఐసీ బ్రాంచ్ లో జీవన్ లక్ష అనే పాలసీ కలిగియున్నడు. పాలసీ డెత్ బెనెఫిట్ 8.13 లక్షల చెక్కును సోమవారం మృతుని భార్య రూపకు ఎల్ఐసీ చెక్కును జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ బీ ప్రసాద్ బసవరాజ్, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏవీఎల్ ఎన్ చారీ,ఎల్ఐసీ ఏజెంట్ బూస గంగాధర్ అందజేశారు.ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎల్ఐసీ పాలసీని కలిగి ఉండాలని సూచించారు. కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఎల్ఐసీ ఇంటి పెద్దగా అండగా ఉంటుందన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్యేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# రైతుబంధు కార్యక్రమం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూరు మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు లో రైతుబంధు కార్యక్రమం రెండవ రోజు కార్యక్రమం వైభవంగా జరుపుకున్నారు సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు ఎంతో బాగున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింలు ప్రసంగించారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు పిల్లల కిట్టు ఎంతో బాగున్నాయని అన్నారు నాయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల అభివృద్ధికి పాటుపడుతున్న అని చెప్పారు ఒంటరి మహిళలకు పెన్షన్ బతుకమ్మ పండుగ ఇతర కార్యక్రమాలు మహిళ తీవ్రంగా ఉన్నాయని తెలిపారు ఈ సందర్భంగా రైతుబంధు కార్యక్రమం వైభవంగా జరుపుకున్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండవ రోజు కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో టీచర్ నవీన భాను ఏ ఎస్ భాను తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు

**కార్పొరేటర్ సుభాష్ నాయక్**



మేడిపల్లి, మార్చి 7 (ప్రజాపాలన ప్రతినిధి) గడప గడపకు టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయనీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతావత్ సుభాష్ నాయక్ పేర్కొన్నారు. మహిళా బంధు కేసీఆర్ సంబరాల్లో భాగంగా డివిజన్లోని ఎస్ వి కాలనీలో కార్పొరేటర్ డాక్టర్ కేతావత్ సుభాష్ నాయక్ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్టు, అసరా పథకం లాంటి పథకాల లబ్దిదారులను పలకరిస్తూ, టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల బాల్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ సురేందర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు రామోజు, శంకర్, చారి, వార్డ్ ఆఫీసర్ గోవింద్, ఎస్ వి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి రాధాక్రిష్ణా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, కాలనీ సభ్యులు గంగులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల పై అవగాహన



రాయికల్ ,మార్చి 07(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పురపాలక సంఘం కార్యాలయము నందు మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ రాయికల్ పట్టణ వర్తక సంఘం ప్రతినిధులతో ప్లాస్టిక్ కవర్ల వాడకం,వాటి నిషేధంపై చర్చ జరిపారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ మేనేజర్ వెంకటి , వర్తకసంఘ ప్రతినిధులు కూరగాయలప్రభాకర్, ఎనగందుల సత్యనారాయణ తదితర వ్యాపారులు పాల్గొన్నారు .

# చెక్కులు పంపిణీ చేసిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి



తల్లాడ, మార్చి 7 (ప్రజాపాలన న్యూస్) :మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీలో ఇటీవల మరణించిన సభ్యులకు లక్ష రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ చెక్కులను సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. కుర్నవల్లికి చెందిన ఆయిలూరి అంజిరెడ్డి, బొగ్గుల సీతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సొసైటీలో వారికి లోన్ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండటంతో ఒక్కొక్కరికి 50వేలు మంజూరయ్యాయని తెలిపారు. రుణాలు పొందిన సభ్యులకు గ్రూపు ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 7 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో బొంగులురు సమీపంలో కళ్లెం జంగారెడ్డి గార్డెన్ లో జరగబోయే మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరవుతారని ఆదిభట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కోరే కలమ్మ జంగయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి మహిళా మణులు టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు చేయూతను అందించిన ఘనత కేసిఆర్ దక్కిందని వారు అన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల తోటి మహిళామణులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇలాంటి పథకాలు ఎంతో కనువిందుగా ఉన్నాయని మరోపక్క దళిత బంధు రైతుబంధు రైతు బీమా మహిళలకు కెసిఆర్ కిట్టు దివ్యాంగులకు వృద్ధాప్య పింఛన్లు అందించిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆమె అన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆఫ్షనల్స్

ఆఫ్షనల్స్ మారిన తర్వాత మా క్లాస్‌మేట్స్‌లో బాల్య స్నేహితులు కూడా ఉన్నారు. ఉప్పులంచ శంకర్, గుండేటి రాజలింగం, ప్రభాకర్‌రావు, అవ్వారి శంకరయ్య, రాయికల్ గంగాధర్, చెప్యాల దేవయ్య, చెప్యాల బుచ్చిరాజం, చెప్యాల లక్ష్మారెడ్డి, హనుమాండ్ల రాజలింగం.... హనుమాన్‌వాడ ఆరె హనుమాండ్లు, పాతబస్టాండ్ వెంకట్రాములు, కటికవాడ ప్రభాకర్, క్లాక్ టవర్ హనుమాండ్లు, ఊటూరి ఉమాపతి, ఉమాపతిరావు, ధరూర్ సుధాకర్....

బాల్యస్నేహితులు ఆఫ్షనల్స్ మారడంతో టి. రాజిరెడ్డి, భీమనాతి ప్రభాకర్, మ్యానపురి రాజనర్సయ్య, బల్వాంతపు సదానందరెడ్డి, మధుసూధన్ రెడ్డి, నారాయణరెడ్డి, పైడిమడుగు మధుసూధన్‌రావు, యం. సురేందర్, జగన్మోహన్‌రావు, కొండ బాలకిషన్, భీంసేన్, బాపురెడ్డి, ఎల్లారెడ్డి భూంరెడ్డి, బైపీసీ సెక్షన్‌లో చేరారు. బైపీసీ మరో సెక్షన్‌లో ముప్పాల లక్ష్మణ్‌రావు చేరాడు. జగన్మోహన్‌రావు చికాగో సమీపంలోని కర్బన్‌డైల్‌లో డాక్టర్‌గా స్థిరపడ్డాడు. ముప్పాల లక్ష్మణ్‌రావు మావోయిస్టు పార్టీలో గణపతిగా ప్రసిద్ధి చెందాడు. సురేందర్ ధరూర్ క్యాంపులో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాడు. రాజిరెడ్డి ప్రభుత్వ డాక్టర్‌గా పనిచేసి రాయికల్ సర్పంచ్‌గా ఎన్నికై ఆదర్శ డాక్టర్‌గా, ఆదర్శ సర్పంచ్‌గా ప్రశంసలు అందుకున్నాడు. సదానందరెడ్డి హైస్కూల్ హెడ్మాస్టర్‌గా రిటైర్ అయ్యాడు. భీంసేన్ హైకోర్టు అడ్వకేట్‌గా ప్రాక్టీసు చేస్తూ, ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేశాడు. వీరి సతీమణి హైకోర్టు చీఫ్ జస్టిస్ మీనాకుమారి. భీంసేన్, మాజీ కేంద్రమంత్రి పి. శివశంకర్ ఇద్దరు సడ్డకుడులు.

అపుడు హైదరాబాద్ హిందీ ప్రచార సభ, దక్షిణ భారత హిందీ ప్రచార సభ తరఫున పరీక్షలు నిర్వహించేవారు. భూషణ్, విశారద, విద్వాన్ వంటి సర్టిఫికేట్లతో వందలాదిమంది టీచర్లయ్యారు.

### *అర్థశాస్త్ర పరిచయం*

సి.ఇ.సి.లో భాగంగా 10వ తరగతి నుండి అర్థశాస్త్రం, వాణిజ్య శాస్త్రం, పౌరనీతి శాస్త్రం చక్కగా నేర్చుకున్నాను. ముఖ్యంగా ఆర్థిక రంగంలో అర్థశాస్త్రం, వాణిజ్యం శాస్త్రం, మార్క్సిజం నన్ను ఆకర్షించింది. 10వ తరగతిలో 1964లో అర్థశాస్త్రంలో భాగంగా మార్క్సిజం ప్రాథమికాంశాలు, పెట్టుబడి, శ్రమశక్తి, అదనపు విలువ, లాభం, మొదలైనవి పరిచయం చేశారు. ఆ క్రమంలో ఆచీ శ్రీనివాసాచారి సార్ పని చేయని వారిని రష్యా, చైనాల్లో చంపేస్తారని సోషలిజం గురించి, కమ్యూనిజం గురించి భయపెట్టడానికి చెప్పిన అంశమే అందుకు వ్యతిరేకంగా నన్ను ఎంతగానో ఆకర్షించింది. పనిచేసే వారికే జీవితం, పనిచేసే వారికే గౌరవం అనే మాట నాకు ఎంతగానో నచ్చింది.

మాకు కామర్స్ చెప్పే ఆచి శ్రీనివాసాచార్య టెక్స్ట్‌బుక్ లేదని తానే రాసి అచ్చు వేశాడు. అది కొనడానికి నా దగ్గర డబ్బుల్లేవు. అమ్మ ఇవ్వలేదు. అది కొనాలని సారు పట్టుదల. కొనకుండా చదవగలనని నా పట్టుదల. ఆరు నెలల పరీక్షల్లో నాకు 53 మార్కులే వేశారు. పుస్తకం కొనలేదని కోపంతో నాకు మార్కులు తక్కువ వేశారని క్లాస్‌లో నిలదీశాను. ఎందుకంటే నా ఆన్సర్లు చూసి రాసిన మిత్రునికి 78 మార్కులు వచ్చాయి. నాకు 53 ఎలా వస్తాయి అనేది నా మనసులో వుంది. సారు చాలా అవమానంగా ఫీలయ్యాడు.

సార్‌ను నా ఆన్సర్ పేపర్ ఇమ్మని కోరాను. ఆయన సరేనని ఇచ్చాడు. ఆయన అన్నిటికి చక్కని మార్కులు వేశాడు. కాని మొత్తం కలిపి 53 మార్కులే వేశాడు. అలా ఎలా జరుగుతుంది అని నేను మళ్ళీ టోటల్ చేశాను. టోటల్‌లో 30 మార్కులు పెరిగి 83 మార్కులు వచ్చాయి. నా ఆనందానికి అవధుల్లేవు. సారు మొఖంలో విచారం, పశ్చాత్తాపం కనపడింది. దాంతో క్లాస్‌కు ఫస్ట్ వచ్చాను. విజయ గర్వంతో తల ఎగరేశాను. ఆ తరువాత శ్రీనివాసాచారి నన్ను బాగా ప్రేమించాడు. పరీక్షా పత్రాలను దిద్దే పనికూడా అప్పగించాడు. ఆన్సర్ పేపర్లు సుమారు ఒకే సబ్జెక్టులో 300 మంది విద్యార్థుల పేపర్లు దిద్దాల్సి వచ్చేది. దానివల్ల చదువు పట్ల, జవాబుల పట్ల ఎంతో అవగాహన పెరిగింది. పరిశీలనా శక్తి పెరగడానికి చిన్న వయస్సులో ఆన్సర్ షీట్లను దిద్దిన అనుభవం జీవితమంతా ఎంతో ఉపయోగపడింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# చిరు వ్యాపారులకు అద్దెల నుండి విముక్తి !



మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిట ీ పరిధిలోమున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారంనాడు విలేకరుల తో సమావేశంలో మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారుల నూతన దుకాణ సముదాయం ఏర్పాటుకు ప్రతిపాదనలు.ఆనందోత్సవం లో చిరువ్యాపారులు.20 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కార మార్గాలు.మధిర మున్సిపాలిటీలో గత 20 సంవత్సరాల నుండి ఆర్ ఓ బి కింద మెయిన్ రోడ్ లో గతంలో కొంతమంది ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చిరు వ్యాపారం చేసుకునేందుకు గత రెండు రోజులు క్రితం ట్రైనీ కలెక్టర్ రాహుల్ మధిర వచ్చి మున్సిపాలిటీల్లో ఆర్ ఓ బి కింద మెయిన్ రోడ్ లో బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకున్న వారి వివరాలు సేకరించారు అయితే ఆ క్రమంలోనే కొంతమంది అద్దెకు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు ఈ క్రమంలో భాగంగా చిరు వ్యాపారులకు వాళ్లందరికీ నూతనంగా దుకాణాలు ఏర్పాటు చేసి వారికి జీవన ఉపాధి కల్పించే దిశగా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కమిషనర్ రమాదేవి చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ తాసిల్దార్ రాజేష్ టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ ఈ విషయం పై కసరత్తు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిరువ్యాపారులు తెలంగాణ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మా చిరు వ్యాపారులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం వల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు చిరు వ్యాపారుల సంఘం రుణపడి ఉంటుందని పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తాసిల్దార్ ఆఫీస్ ఎదుట మెయిన్ రోడ్ కాంప్లెక్స్ ఏరియా లో 100 బడ్డీ కొట్లు తాసిల్దార్ కార్యాలయం ఏరియాలో 100కు పైగా జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపినునట్లు కమిషనర్ రమాదేవి తెలిపారు.20 ఏళ్లనాటి సమస్యకు భరోసా కల్పించిన తెలంగాణ ప్రభుత్వం చిరు వ్యాపార సంఘం వారి ఆధ్వర్యంలో : పాలకవర్గం చైర్మన్ కమిషనర్ కు చిరు వ్యాపారస్తులు సభ్యులందరూ కలిసి కృతజ్ఞతలుఅభినందనలు తెలిపారు.

## మంథన్ గౌరెల్లి గ్రామంలో ఉపాధి హామీ పని కల్పించాలని గ్రామ పంచాయతీ ముందు తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం




ఇబ్రహీంపట్న మార్చి 7 ప్రజాపాలన ప్రతినిధి : ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ పి అంజయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తీసివేసిగ్రామపంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ పని అప్ప చెప్పిన తర్వాత కూలికు అందని ద్రాక్షల ఉంది. మంతన్ గౌరెల్లి గ్రామంలో 1500 మంది కూలీలు పనిచేస్తారు . ప్రస్తుతం 20మంది కూలీలు పనిచేస్తున్నారు. ఇప్పటికి అధికారులు పనులు గుర్తించక పోవడం కూలీలా దగ్గర దరఖాస్తులు తీసుకొక పోవడం దారుణం. కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఇక్కడ పనిచేస్తున్న వచర్స్ కి కూలీలకు 12వారాల బిల్లులు రాకుండ పెండింగ్ లో ఉ ండి ఇప్పటికి ఇవ్వక పోవటం దుర్మార్గం . కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి 73000 వేల కోట్ల రూపాయలు కేటాయించడం అంటే ఉపాధి హామీ పతకాన్ని నిర్వీర్యం చేయడంలో బీజేపీ కుట్ర లో భాగమే కూలీలకు వెంటనే పని కల్పించాలి. పెండింగ్ బిల్లులు చెల్లించాలి. సమ్మర్ అలవెన్స్ రద్దు చేస్తూ తెచ్చిన జీవో ను రద్దుచెలి. రోజు కూలీ 600 రూపాయలు ఇయ్యాలి. సంవత్సరానికి 200 రోజులు పనికల్పించాలి. మెడికల్ కిట్టు అందుబాటులో ఉండాలి. పేస్లిప్పులు ఇవ్వాలి. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి. పని ముట్లు అందరికి ఇయ్యాలి. మేట్ల పరితోశోకం 6 రూపాయలు ఇయ్యాలి తదితర సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.కార్యక్రమంలో ఉపసర్పంచి రమేష్ చందు ఉన్నారు. అనంతరం వ్యకాస కూలీలా, నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కుమార్. కార్యదర్శిగా శ్రీరామలు ఉపాధ్యక్షుడిగా సర్దార్ సహాయ కార్యదర్శి లావణ్య క్యాసియర్ హాతీరాం కమిటీ సభ్యులుగా.కిషన్ మల్లయ్య బజన్ లలిత నానుకు నరేందర్ నందు యాదయ్య కూలీలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కెసిఆర్ కిట్లును అందజేశారు



ఇబ్రహీంపట్నం మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి : తులేకలాన్ గ్రామం లో మహిళ దినోత్సవ సంబరాల్లో భాగంగా గౌరవనీయులు రంగారెడ్డి జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళ దినోత్సవ సంబరాల్లో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గ రాములు మాట్లాడుతూ. 2వ రోజు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్ లబ్ది దారులకు మన రాష్ట్ర లో ప్రవేశపెట్టిన పథకాల గురించి గడప గడప కు తిరిగి వివరించడం జరిగింది,, ఈ కార్యక్రమం లో ఇ,పట్నం మండలం తెరాస పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు , గ్రామ సర్పంచ్ యాదగిరి , ఎంపీటీసీ నాగమణి-భాస్కర్ , వార్డ్ సభ్యులు మల్లారెడ్డి, లావణ్య-నరసింహ, నగేష్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీరప్ప , మాజీ డైరెక్టర్ వీరయ్య, సీనియర్ నాయకులు మహేందర్, రమేష్, వెంకటేష్, గ్రామ తెరాస పార్టీ అధ్యక్షులు యాదగిరి, ప్రధానకార్యదర్శి జగదీష్, యూత్ అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు మహేష్, బీరప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి చెక్కులతో పాటు చీరలను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల మార్చి, 07 ( ప్రజాపాలన ప్రతినిథి): జగిత్యాల పట్టణ 23వ వార్డ్ మరియు జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామానికి చెందిన 16మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 16,01,856 లక్షల విలువగల చెక్కులను తెల్లవారు జామునే ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి చెక్కుల తో పాటు చీరలను అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారితో సెల్ఫి దిగినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మహిళ వారోత్సవాల్లో భాగంగా మహిళ బంధు కెసిఆర్ కార్యక్రమంలో భాగంగా మహిళల పథకాల పట్ల అవగాహన కల్పించడం, వారి హక్కులు, చట్టాల పై తెలియజేసి చైతన్య పరచడం, వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం, మహిళ సాధికారత ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారిని గౌరవించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, కౌన్సిలర్ జంబర్తి రాజ్ కుమార్, సర్పంచ్ ప్రభాకర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సురేందర్, ఉప సర్పంచ్ మహేష్, పట్టణ ప్రదాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు చందా పృథ్వి, బుచ్చిరాజం, నిరంజన్, శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరులు దాడులు చేశారన్న ఆరోపణలు మానుకోవాలి

**టిఆర్ఎస్ పార్టీ సత్తు వెంకట రమణ రెడ్డి మీడియా ముందు వెల్లడి**



ఇబ్రహీంపట్నం మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తుంటే అభివృద్ధి చూసి ఓర్వ లేక విమర్శలు చేస్తున్నారు రోడ్ల అభివృద్ధి కోసం ఇండ్లు కూల్చడం చట్టబద్ధత తోనే జరుగుతుంది.నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారంగా 120గజాల స్థలంతో పాటు 3లక్షల రూపాయలు ఇవ్వడానికి ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తుంటే విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు.చట్టానికి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చి గొడవ పడడమే కాకుండా లాయర్ పేరును వాడుకొని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు.గత13 ఏండ్లు గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజల మన్ననలను పొందింన ఎమ్మెల్యే ఆది జీర్ణించుకోలేక విమర్శలు చేయడం సిగ్గు చేటు 6నెలకు ఒక్కసారిగా వచ్చే మాల్ రెడ్డి రంగారెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకోకుండా 'వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం సరైన పద్ధతి కాదని విమర్శించారు.అభివృద్ధి కి సహకరించేది పోయి విమర్శలు చేయడం దిగజారుడు తనానికి నిదర్శనం ఆయన అన్నారు 24గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే మీద విమర్శించడం సరికాదని ఆయన తెలిపారు

## బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు అనంతాచార్యుల కి ఘన సన్మానం



మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం రాయపట్నం గ్రామంలో సోమవారం నాడుమధిర బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్న అనంతాచార్యులు వారికి రాయపట్నం ప్రజలు ఈరోజు ఘనంగా సన్మానించారు రాయపట్నం ఆలయ ప్రతిష్ట విజయవంతంగా ముగిసిన సందర్భంగా పదోరోజు పండగ నిర్వహించారు ఈ సందర్భంగా అనంతాచార్యులు గారికి సువర్ణ కంకణం వేసి దంపతులకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

## రిటైర్డ్ రైల్వే తెలుగు టీచర్ మృతి.. పలువురు సంతాపం




మధిర మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుమధిర సిద్ధారెడ్డి బజారుకు చెందిన విశ్రాంత రైల్వే తెలుగు ఉపాధ్యాయులు తోట లక్ష్మీనారాయణ(75)అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి పలువురు సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాజీపేటడోర్నకల్ రైల్వే స్కూల్ లో ఎక్కువ కాలం పనిచేసి పదవీ విరమణ పొందారు. మితభాషిగా, సౌమ్యుడిగా వివాదాలకు దూరంగా ఉంటూ తనదయిన శైలిలో ముద్రవేసుకుని అందరి ప్రశంసలు పొందారు.ఆళ్ళ శ్రీనివాస్ రావు,జి ఎల్ నారాయణ,కె.వెంకన్న ఆర్టీసీ,వీళ్ళ మామగారైన తోట లక్ష్మీనారాయణకు ఘన నివాళులు అర్పించారు.మున్నూరు కాపు మధిర నియోజకవర్గం అధ్యక్షుడు ఆళ్ల కృష్ణతో పాటుగా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ,దనిశెట్టి భాస్కర్,రంగిశెట్టి శెట్టి కోటేశ్వరరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు,చల్లమల్ల శ్రీనివాసరావు,తోగర్ ఓంకార్, నీలం వెంకటేశ్వరరావు ,ఆళ్ళ శంకర్ రావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, మందడపు వెంకటనారాయణ, బుసా కోటేశ్వరరావు,సాధం వెంకటేశ్వరరావు, దనిశెట్టి శ్రీనివాస రావు,సిద కృష్ణ, కల్యాణపు నాగరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసారు.

## సనత్‌నగర్ లో పారిశుద్ధ్య మహిళా కార్మికులు, అంగన్ వాడిలను సన్మానించిన కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :సనత్ నగర్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు సనత్ నగర్ కార్పొరేటర్ లక్ష్మి బాల్ రెడ్డి.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంత్రి తలసాని ఆదేశాలతో మూడు రోజుల కార్యక్రమాలలో భాగంగా కోవిడ్ సమయంలో సైతం కష్టపడి పనిచేసిన మహిళా పారిశుద్ధ్య కార్మికులను,ఆశా వర్కర్లను సన్మానించుకోవడం మన ధర్మం అన్నారు. దేశంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా గౌరవిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ కు మహిళలందరూ రాఖీలు కట్టగా,రెండవ రోజు మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.కల్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ లాంటి పథకాలతో మహిళలకు ఇంటి పెద్దన్నగా మారారన్నారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ టి ఆర్ ఎస్ అధ్యక్షుడు బాల్ రెడ్డి,సరాఫ్ సంతోష్,పురుషోత్తంలతో పాటు పలువురు స్థానిక నాయకులు,మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మధిరలో అన్ని ట్రైన్స్ ఆగాలి: మాంకాళి శ్రీనివాస్



మధిరమార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి : కరోనా ముందు మధిర లో ఆగే రైలు అన్నింటిని మధిరలో ఆపాలని వినతి పత్రం అందించిన పౌర సమాచార నిర్వాహకులు మహంకాళి శ్రీనివాసరావు కరోనా కారణంగా సౌత్ సెంట్రల్ రైల్వే వారు రద్దు చేసిన ప్యాసింజర్, ఎక్స్ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లను మధిర లో నిలుపుటకు, మరియు జనరల్ టికెట్స్ ను స్పాట్ బుకింగ్ గా మార్చ వలెనని, మధిర మండల మరియు ఇతర మండలాల ప్రజలు రైల్వే శాఖను మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు. రైల్వే ప్రయాణం సుఖవంతంగా ఉంటుందని సౌకర్యవంతంగా ఉంటుందని రేటు ప్రజలకు అందుబాటులో ఉంటుందని కోరుతున్నారు.కరోనా కు ముందు ఉన్న అన్ని రైళ్లను మధిర లో %ర్శీజూ% ఇవ్వాలని ప్రజల విన్నపం.మా ఈ విన్నపాన్ని మధిర రైల్వే స్టేషన్ మేనేజర్ శ్రీ ఆర్.వి కాశి రెడ్డి కి చెప్పటం జరిగినది. ఆయన గారు సమస్య చెప్పగానే స్పందించి సంబంధిత అధికారులకు, తెలియచేస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమము పౌర సమాచార, సేవా కేంద్రము నిర్వాహకులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినది,ఈ కార్యక్రమములో మధిర వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ , వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్ , గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు నందిగామ పురుషోత్తం , మధిర మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దొడ్డ శ్రీనివాసరావు , రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయ్ చలువాది కృష్ణమూర్తి, మధిర ప్రముఖులు చెడే రామకోటేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినారు




# పాన్ ఇండియా స్టార్ నమ్మనంటున్నాడు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ దానిపై నాకు నమ్మకం లేదంటున్నారు. మిగతా వారికి వున్న నమ్మకం తనకు లేదని క్లారిటి ఇచ్చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ప్రభాస్ నటించిన లేటెస్ట్ మూవీ 'రాధేశ్యామ్'. ఈ మూవీ ఎప్పుడెప్పుడు థియేటర్లోలో విడుదలవుతుందా? ఎప్పుడెప్పుడు చూడాలా? అని గత కొంత కాలంగా ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నుంచి సినిమా వచ్చి దాదాపు మూడేళ్లు దాటుతోంది. ఈ నేపథ్యంలో తన సినిమా ఎప్పుడు విడుదలవుతుందా? అని అభిమానులతో పాటు సగటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.దాంతో 'రాధేశ్యామ్' మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. చాలా కాలం తరువాత ప్రభాస్ నుంచి వస్తున్న సినిమా కావడం.. హాలీవుడ్ చిత్రాలని తలపించే స్థాయిలో భారీ బడ్జెట్ తో సినిమాని నిర్మించడం.. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ లు సినిమాపై మరింత క్రేజ్ ని క్రియేట్ చేయడంతో ఇప్పుడు 'రాధేశ్యామ్' వరల్డ్ వైడ్ గా హాట్ టాపిక్ గా మారింది. యువీ క్రియేషన్స్ టి సిరీస్ సంస్థలు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో విడుదలవుతోంది.ఇటీవల రిలీజ్ ట్రైలర్ తో ముంబై వేదిగా చిత్ర బృందం 'రాధేశ్యామ్' రిలీజ్ ప్రమోషన్స్ ని ప్రారంభించేశారు. ఇదే వేదిక సాక్షిగా సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాల్ని కూడా వెల్లడించి ప్రభాస్ షాకిచ్చారు. ఇటీవల ముంబైలో ప్రచారం పూర్తి చేసిన ప్రభాస్ టీమ్ తాజాగా హైదరాబాద్ లో ప్రచారాన్ని స్పీడప్ చేసింది. ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలతో ముచ్చటించిన ప్రభాస్ షాకింగ్ విషయాల్ని బయటపెట్టారు.'రాధేశ్యామ్'లో ప్రభాస్ హస్తసాముద్రికా (పాల్మిస్ట్) నిపుణుడిగా విక్రమాదిత్య పాత్రలో నటిస్తున్నారు. సెలబ్రిటీల నుంచి దేశ ప్రదాని వరకు తను చెప్పింది వింటారట. ఎమర్జెన్సీ నాటి పరిస్థితుల్ని కూడా ఈ చిత్రంలో లైట్ గా టచ్ చేసినట్టుగా ప్రచారం జరుగుతోంది. విధికి ప్రేమకు మధ్య జరిగే యుద్ధం నేపథ్యంలో సరికొత్త బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీని రూపొందించారు. జాతకాలు.. అవి నిర్ణయించే పరిస్థితుల కారణంగా ఓ జంట ఎలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంది?.. చివరికి విధి అంచనాలని ఎలా తలకిందులు చేసి తన పంతం నెగ్గించుకుంది అన్నదే ఇందులో ప్రధాన ఇతివృత్తం.అయితే 'రాధేశ్యామ్' చిత్ర కథ ఏ అంశం ప్రధనంగా సాగుతుందో ఆ అంశంపై అంటే జాతకాలపై తనకు నమ్మకం లేదని ప్రభాస్ ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పడం పలువురిని షాక్ కు గురిచేస్తోంది. సినిమాలోని పాత్రకు నేను పూర్తి భిన్నం అని చెప్పిన ప్రభాస్ జ్యోతిష్యాన్ని తాను నమ్మనని స్పష్టం చేశారు. అయితే మిత్రుల నుంచి దీనికి సంబంధించిన ఆసక్తికరమైన కథల్ని తాను తెలుసుకున్నానని మన నాలెడ్జ్ కి మించింది ఏదో ఉందని మాత్రం తాను నమ్ముతానని తెలిపారు. అయితే 'బాహుబలి' అద్భుతమైన విజయం తరువాత తాను విధిని విశ్వాసాన్ని నమ్మడం మొదలుపెట్టానని స్పష్టం చేయడం ఆసక్తికరంగా మారింది.

## పవన్ - క్రిష్' సినిమా పై లేటెస్ట్ అప్ డేట్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ ను వచ్చే వారం నుంచి స్టార్ట్ కానుంది. ముందుగా యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేయనున్నారు. ఇక ఈ సీక్వెన్స్ కోసం ఇప్పటికే ప్రత్యేక సెట్స్ కూడా వేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నట్టు ఈ షెడ్యూల్ తో సినిమాలో కీలక భాగం షూటింగ్ మొత్తం పూర్తి అవుతుందట.కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఇక ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు.

# బేబమ్మ నిజంగానే నో చెప్పిందా..?




తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు 28వ సినిమా లో కీలక పాత్రకు గాను కృతి శెట్టిన ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. సినిమా కోసం ఈమెను సంప్రదించారనే వార్తలు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఈ సమయంలో బేబమ్మ మహేష్ బాబు సినిమా లో అంటే ఓకే కాని సెకండ్ హీరోయిన్ పాత్రకు ఎలా ఒప్పుకుంది అంటూ షాక్ అవుతున్నారు. మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబో మూవీలో ఇప్పటికే పూజా హెగ్డేను హీరోయిన్ గా ఎంపిక చేయడం జరిగింది.సినిమా పూజా కార్యక్రమాల్లో పూజా హెగ్డే కూడా పాల్గొంది. కనుక ఆమె మెయిన్ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. త్రివిక్రమ్ సినిమాల్లో ఇద్దరు హీరోయిన్స్ ఉండటం చాలా కామన్ గా చూస్తూ ఉంటాం. కనుక ఈ సినిమా లో సెకండ్ హీరోయిన్ గా బేబమ్మ కృతి శెట్టిని ఎంపిక చేయాలని భావించి ఉంటారు. అందుకు ఆమె నో చెప్పి ఉంటుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబో మూవీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ఆ సినిమా నుండి ఇలాంటి పుకార్లు షికార్లు చేయడం అభిమానులకు కాస్త నిరాశ ను కలిగిస్తుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా త్రివిక్రమ్ నుండి మహేష్ సినిమా వస్తుందనే నమ్మకంను పెట్టుకుని మరీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో సినిమా గురించి అనేక పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సినిమా ప్రారంభంకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది. కనుక అప్పటి వరకు ఇలాంటి పుకార్లు మీడియాలో షికారు చేస్తూనే ఉంటుంది. సినిమా ప్రారంభించి ఇదే ఏడాది చివరి వరకు లేదా వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను విడుదల చేయాలని త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈసినిమా లో మహేష్ బాబు రోల్ చాలా డిఫరెంట్ గా ఉంటుందని అంటున్నారు.

# నాటి మేటిస్టార్లంతా ఒకే ప్రేమ్ లో చిక్కారిలా!



మెగాస్టార్ చిరంజీవి-విశ్వనటుడు కమల్ హాసన్-నట సామ్రాట్ నాగార్జున-నటసింహ బాలకృష్ణ అంతా ఒకే జనరేషన్ హీరోలు. 80-90 దశాకాల్లో హీరోలంతా కలిసి పనిచేసారు. లాంచింగ్ విషయంలో వెనుకా..ముందు అవ్వొచ్చు గానీ అంతా సమకాలీకులే. ఒక హీరో సినిమాలు మరో హీరోకి పోటాపోటీగా రిలీజ్ అయ్యేవి. బాక్సాఫీస్ వద్ద నువ్వా? నేనా? అన్న రేంజ్ లో పోటీ వాతావరణం ఉండేది. అప్పట్లో అభిమాన సంఘాల మధ్య పోటీ కూడా అలాగే ఉండేది.తమ అభిమాన హీరో సినిమా రిలీజ్ అవుతుందంటే? ముందు రోజు థియేటర్ ఏ రేంజ్ లో ముస్తాబయ్యేదో ..హడావుడి..హంగామా ఎలా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. అలా అభిమానుల మధ్య వైరాలు..వైశమ్యాలు ఇప్పటితో పోలిస్తే అప్పుడు పీక్స్ లో ఉండేవి.హీరోల మధ్య సైతం ఈగో ప్యాక్టర్ ఎక్కువగా కనిపించేది. ఇప్పటిలా పాత రోజుల్లో ఒక హీరో ఫంక్షన్ కి మరో హీరో అటెండ్ అవ్వడం అన్నది చాలా రేర్ గా జరిగేది. అయితే చిరంజీవి-నాగార్జున-కమల్ స్నేహం ఈనాటిది కాదని రుజువు చేసే మరో పిక్ ఒకటి తాజాగా నెట్టింట వైరల్ గా మారింది.కుడివైపున చిరంజీవి ఆ పక్కనే బాలకృష్ణ అటుపై కమల్ హాసన్..ఆ చివరన నాగార్జున నలుగురు కలిసి ఇలా ఓ సందర్భంలో ఫోటో దిగారు. ఒకే ప్రేమ్ లో ఆ నలుగురు స్టార్లని ఇలా బంధించారు. చిరంజీవి క్యాజువల్ వేర్స్ లో టక్ చేయగా..బాలయ్య బ్లూ జీన్స్ ధరించి క్యాజువల్ షర్ట్ తో టక్ చేసి కనిపిస్తున్నారు.ఇక కమల్ హాసన్ బ్లాక్ అండ్ బ్లాక్ జీన్స్..టీషర్టు ధరించారు. నాగార్జున సర్ఫ్ కలర్ నెక్ బనియన్.. ఆపైన బ్లాక్ డిజైన్ తో ఉన్న కోట్ ధరించారు. ఏదో సినిమా ఈవెంట్ లోనే ఈ నలుగురు ఇలా కలిసి ఫోటో దిగినట్లు తెలుస్తోంది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ పిక్ సోషల్ మీడియాలో సమ్ థింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ఆ ఫోటోలో నలుగురు హీరోల వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండొచ్చు అని అభిమానులు గెస్ చేస్తున్నారు.


# రాఖీభాయ్ మళ్లీ వెనక్కి తగ్గుతున్నారా?




రాఖీభాయ్ యష్ నటించిన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కేజీఎఫ్ చాప్టర్ 1 దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సైలెంట్ గా విడుదలైన ఈ మూవీ మోన్ స్టర్ గా మారి వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. కన్నడ ఇండస్ట్రీకి మునుపెన్నడూ కని వినీ ఎరుగని గుర్తింపుని అందించింది. పిరియాడిక్ ఫిక్షనల్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం ఒకేసారి ఇద్దరిని పాన్ ఇండియా స్టార్ లుగా నిలబెట్టింది. హీరో యష్ అప్పటి వరకు ఓ సాధారణ యాక్షన్ హీరో దర్శకుడు ప్రశాంత్ నీల్ వన్ ఫిల్మ్ వండర్.కానీ ఈ ఇద్దరు కేజీఎఫ్ చాప్టర్ 1 తో పాన్ ఇండియా స్టార్ లు గా మారిపోయారు. ప్రస్తుతం ఈ ఇద్దరు కలిసి కేజీఎఫ్ చాప్టర్ 2ని చేసిన విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ సంచలనాలు సృష్టించగడంతో చాప్టర్ 2పై అంచనాలు ఏర్పడ్డాయి. అందుకు అనుగుణంగానే చాప్టర్ 2కి సరికొత్త హంగులతో పాటు క్రేజీ యాక్టర్ లని జోడించారు ప్రశాంత్ నీల్.చాప్టర్ 2కు కీలకంగా మారే అధీరా పాత్రలో బాలీవుడ్ బ్యాడ్ మెన్ సంజయ్ దత్ నటించగా రాఖీ భాయ్ పై షూటెడ్ సైట్ ఆర్డర్స్ ఇచ్చే ప్రధాని రమికా సేన్ పాత్రలో రవీనా టాండన్ నటించింది.ఇక మరో రెండు కీలక పాత్రలలో ప్రకాష్ రాజ్ రావు రమేష్ కనిపించబోతున్నారు. చాప్టర్ 1ని దృష్టిలో పెట్టుకుని చాప్టర్ 2 మరింత హైలీగా వుంటుందిని గరుడని అంతం చేసిన రాఖీ తనే సర్వాధికారికగా మారి ఎంపరర్ ని ఎలా నిర్మించుకున్నాడు? దీనికి ఏం చేశాడు? ఈ క్రమంలో రాఖీకి అధీరా కలిగించిన అంతరాలేంటీ? అనే ఆసక్తికరమైన కథ కథనాలతో చాప్టర్ 2 సాగబోతోంది.ఇప్పటికే విడుదల చేసిన టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. టీజర్ లోనే రాఖీ తన విశ్వరూపాన్ని చూపించేయడంతో ట్రైలర్ ఇక భీభత్సమే అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.ఈ నెల 27న ఈ చిత్ర ట్రైలర్ ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం ఇటీవల ప్రకటించింది. అంతే కాకుండా ఈ మూవీని ఏప్రిల్ 14న నవిడుదల చేస్తున్నామని మరో సారి స్పష్టం చేసింది. అయితే తాజాగా ఈ డేట్ కి కేజీఎఫ్ 2 విడుదల కావడం కష్టమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే రెండు మూడు సార్లు రిలీజ్ వాయిదా పడిన ఈ మూవీ మరో సారి వెనక్కి వెళ్లే అవకాశం వుందని చెబుతున్నారు. రికార్డు స్థాయిలో చాప్టర్ 1 కి మించి బిజినెస్ జరుపుకుంటున్న ఈ మూవీ వీఎఫ్ ఎక్స్ కారణంగా ఆలస్యం అయ్యే అవకాశం వుందని వార్తలు వినిపిస్తున్నాయి.ఏప్రిల్ రెండవ వారం మిస్ అయితే మూడవ వారం ఈ మూవీ థియేటర్లలో సందడి చేయడం ఖాయంగా కనిపిస్తోందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఇందులో యష్ కి జోడీగా శ్రీనిధిశెట్టి నటించింది. మాళవిక అవినాష్ ఈశ్వరీ రావు అచ్యుత్ కుమార్ బి.ఎస్. అవినాష్ నాగాభరణ వశిష్ట సింహా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. రవిబాస్రూర్ సంగీతం అందించగా భువన గౌడ ఛాయాగ్రహణం అందించారు. తెలుగులో దిల్ రాజు హిందీలో ఫర్హాన్ అక్తర్ తమిళంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మలయాళంలో హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ పై రిలీజ్ చేస్తున్నారు.

## బాలయ్యతో మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నడైరెక్టర్ ?

డైరెక్టర్ పరుశురామ్ బాలయ్యతో ఓ సినిమా చేయాలని ఆలోచిస్తున్నట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. తాజాగా ఈ సినిమా పై మరో వార్త కూడా వినిపిస్తోంది. ఈ సినిమా మల్టీస్టారర్ అని.. ఈ సినిమాలో మరో యంగ్ హీరో కూడా కనిపించనున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో 'సర్కారు వారి పాట' సినిమా వస్తోంది. ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ రిలీజ్ తర్వాత.. పరశురామ్ బాలయ్యతో సినిమా చేస్తాడట.పరశురామ్ గతంలోనే బాలయ్యకి ఓ కథ చెప్పాడు, ఆ కథనే ఇప్పుడు సినిమాగా చేయాలనుకుంటున్నాడు. మొత్తానికి ఈ కాంబినేషన్ నిజం అయితే మాత్రం ప్రేక్షకుల్లో మంచి ఇంట్రెస్ట్ ఉంటుంది. పైగా 'సర్కారు వారి పాట' సినిమా తర్వాత సినిమా కాబట్టి.. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉంటాయి. మరి బాలయ్య కోసం పరుశురామ్ ఎలాంటి కథ రాశాడో చూడాలి. అలాగే వీరి కలయికలో వచ్చే సినిమా ఏ జోనర్ లో రానుందో కూడా చూడాలి.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989